


# విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 28-04-2023 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 190 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## మహిళల స్వయం సాధికారితే

# ప్రభుత్వ లక్ష్యం

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, మహిళల స్వయం సాధికారిత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం లాంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింత విస్తృతం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. చేయూత కింద అర్హత సాధించిన లబ్ధిదారులకు వరుసగా నాలుగేళ్లపాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని సీఎం అన్నారు. అలానే ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం పథకాల కింద కూడా నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందని సీఎం అన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలను అమలు చేస్తోందని, దీన్ని మరింత విస్తృతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

సీఎం జగన్ మాట్లాడుతూ లబ్ధిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాదినుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలవైపు మళ్లించే కార్యక్రమాలను మరింత పెంచాలని, దీనివల్ల గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులుపడతాయన్న అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కూడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్న సీఎం మహిళలు తయారు చేస్తున్న వస్తువులు, ఉత్పాదనలకు సంబంధించి మంచి మార్కెట్ వ్యవస్థ ఉండాలన్న సీఎం దీనికోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం

తరువాయి 2లో..

## మిన్నంటిన రోదనల మధ్య శవపేటిక మోసిన సీఎం



దంతెవాడ: ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లా లో మావోయిస్టులు మాటువేసి.. మందుపాతర పేల్చి 10 మంది జవాన్లను బలి తీసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ మృతులకు నివాళి అర్పించారు. ఆ సందర్భంగా సీఎం ఓ శవపేటికను మోశారు. జవాన్ల మృతదేహాలను ఓ వాహనంలో వారి స్వస్థలాలకు తరలిస్తున్నారు. ఆ వాహనం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. ఈ సమయంలో జవాన్ల కుటుంబ సభ్యుల వేదన చూపరులను కంటతడిపెట్టించింది. వారిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. పిల్లలు, కుటుంబసభ్యుల రోదనలు ఒకపక్క.. 'భారత్ మాతాకీ జై' నినాదాలు మరోపక్క వినిపిస్తుండగా.. ఆ శవపేటికలను స్వస్థలాలకు తరలించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'జవాన్ల త్యాగాలు వృథాగా పోవు. మావోయిస్టులను మట్టుపెట్టేందుకు జరుపుతోన్న పోరును మరింత తీవ్రం చేస్తాం'అని వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బుధవారం ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు (డీఆర్జీ) జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వారు మినీ బస్సులో తిరుగు పయనమయ్యారు. వారిపై దాడి చేసేందుకు అరన్‌పుర్-సమేలీ మధ్యలో ప్రధాన రహదారికి సమీపంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు మాటు

తరువాయి 2లో..

## బీసీలకు తెదేపా శాశ్వతంగా రుణపడి ఉంటుంది


### తెదేపా అధినేత చంద్రబాబు



సత్తెనపల్లి, (విజయభాను న్యూస్) : వైకాపా పాలనలో వెనుకబడిన వర్గాలు (బీసీలు) సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయని తెదేపా అధినేత చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో

తరువాయి 2లో..

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్



విజయవాడ, (విజయభాను న్యూస్) : ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల తేదీని విద్యాశాఖ గురువారంఅధికారికంగా ప్రకటించింది. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్టియర్ పరీక్షలు జరగనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ ఫీజు చెల్లించడానికి మే 3వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు.

**పరీక్షా తేదీల వివరాలు..**

**- మే 24న సెకండ్ లాంగ్వేజ్ - 25 న ఇంగ్లీష్ - 26 న మ్యాథ్స్-ఏ, బోటనీ, సివిక్స్ - 27న మ్యాథ్స్-బీ, జువాలజీ, హిస్టరీ - 29న ఫిజిక్స్, ఎకనామిక్స్ - 30న కెమిస్ట్రీ, కామర్స్, సోషయాలజీ, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ - 31న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జి కోర్స్, బైపీసీ విద్యార్థులకు మ్యాథ్స్,లాజిక్ పేపర్ - జూన్ 1న మోడర్న్ లాంగ్వేజ్, జాగ్రఫీ పేపర్లకు పరీక్షలు జరగనున్నాయి.**

## కొత్త పీఆర్సీ నియామకంపై త్వరలోనే నిర్ణయం

### మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి, (విజయభాను న్యూస్) : సీపీఎస్‌కు చట్టబద్ధత లేదన్న అంశంపై ఎవరో మాట్లాడితే స్పందించలేనని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాల నేతలతో అనధికార సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. సమావేశంలో సీపీఎస్ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్, డీఏ బకాయిలపై చర్చించామని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలపై మే 1 నుంచి జీవోలు జారీ చేస్తామని చెప్పారు. కొత్త పీఆర్సీ నియామకంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. కొన్ని ఉద్యోగ సంఘాలు సామరస్యంగా ప్రవర్తించాలని కోరారు. ప్రభుత్వానికి ఎవరిపైనా వివక్ష ఉండదని.. ఉద్యోగులంతా తమ కుటుంబసభ్యులే అని బొత్స తెలిపారు.

రూ.1800 కోట్ల బకాయిలు ఇంకా చెల్లించలేదు: బొప్పరాజు

తరువాయి 2లో..




## కోరమండల్ కంపెనీ నిధులతో సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణం

### - నడుపూరు, దయాళ్ నగర్ లలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున , ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



పెదగంట్యాడ, (విజయభాను న్యూస్) :- పెదగంట్యాడ మండలం నడుపూరు, దయాళ్ నగర్ లలో కోరమండల్ ఇంటర్నేషనల్ వారి సిఎస్ఆర్ నిధులు రూ. 93 లక్షలతో పునర్నిర్మాణం చేసిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాలను గురువారం ఉదయం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నడుపూరు లో సుమారు 20 లక్షల అంచనా తో కోరమండల్ సంస్థ అభివృద్ధి పనులు చేపట్టగా, నేటికి 70 లక్షలు వరకు ఖర్చు చేసారని అన్నారు. ఎంతో అందంగా తీర్చిదిద్దారని తెలిపారు. తను కూడా చిన్నతనంలో హాస్టల్లో చదువుకున్నానని , ఆనాడు ఇటువంటి సదుపాయాలు లేవని అన్నారు . ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని చదువులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాలికల సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేసేందుకు సహకరించిన కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ వారిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం కూడా నాడు-నేడు పథకం ద్వారా రాష్ట్రంలో ఎన్నో పాఠశాలలు, ఆసుపత్రులు, వసతి గృహాలను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇటువంటి సుమారు 10 వసతి గృహాలు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో రెండు వసతి గృహాలు కోరమండల్ వారి సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని , అలాగే దివిస్ లాబరేటరీస్ వారి

తరువాయి 2లో..



# విశ్వ విద్యాలయాల్లో జ్యోతిష్యశాస్త్రం పున:ప్రారంభించాలి

### ఎమ్మెల్యే వెలగపూడికి లక్కోజు శివరామ వినతి



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ఏపీలోని అన్ని యూనివర్శిటీల్లోనూ జ్యోతిష్యశాస్త్రాన్ని పున:ప్రారంభించాలని వాస్తు, జ్యోతిష్య పండితులు లక్కోజు శివరామ కోరారు. ఈ మేరకు విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు ఆయన గురువారం వినతిపత్రం కూడా అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చాలామందికి జ్యోతిష్యం చదవాలనే కోరిక ఉన్నా ఇబ్బందులు పడుతున్నారని,పొట్టి శ్రీరాములు యూనివర్శిటీలో డిస్టెన్స్ మోడల్ ఆ కోర్సు కొనసాగుతోందని గుర్తు చేశారు.రాజమండ్రిలోనూ అందుబాట్లో ఉందని, ఇతర యూనివర్శిటీల్లో కూడా ఆ కోర్సును అందుబాట్లోకి తెస్తే భూత, భవిష్యత్, వర్తమానంలో నవ గ్రహాల సంచారం తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాలని శివరామ కోరారు. గత జనవరి నుంచి మార్చి వరకు తాను గ్రహాల రాశుల ఆధారంగా జ్యోతిష్యం అంచనా వేసి విషయాలన్నీ నిజమే అయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# పీడీఎఫ్ రూపంలో పాఠ్యపుస్తకాలు

- ప్రపంచంతో పోటీ పడాలంటే చదువే దివ్యాస్త్రం
- రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సేవలు ఎనలేనివి
- ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి.



అమరావతి (విజయభాను న్యూస్): రాష్ట్రంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల కొరత లేకుండా చూసేందుకు పీడీఎఫ్ రూపంలో ఆన్లైన్లో అందుబాటులో ఉండేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై గురువారం స్పందించారు. ఒకటి నుంచి 10 వ తరగతి వరకు అన్ని సబెక్టులు కలిసి మొత్త 371 రకాల పుస్తకాలను ఆన్ లైన్ లో ఉచితంగా ప్రభుత్వం అందుబాటులో తీసుకురానుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పాఠ్యపుస్తకాలు కొరతకు చెక్ పడనుందని అన్నారు.

ప్రపంచంతో పోటీ పడాలంటే చదువే దివ్యాస్త్రం....

చదువనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని ప్రపంచంతో పోటిపడే అత్యుత్తమ చదువే మన లక్ష్యమని సిఎం జగన్ ప్రకటించారని చెప్పారు. విద్య కుటుంబ స్థితిగతులను, సామాజిక అసమానతలను రూపుమాపుతుందని, పేదరికం సంకెళ్లను తెంచాలంటే చదువే పెద్ద అస్త్రమని అనంతపురం జిల్లా నార్పల సభలో సీఎం జగన్ చెప్పారన్నారు.


రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సేవలు ఎనలేనివి...

రైలు ప్రయాణాన్ని సురక్షితంగా చేయడంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది సేవలు అభినందనీయమని చెప్పారు.మానవ అక్రమ రవాణాతో పాటు, మాదకద్రవ్యాలు, బంగారం,వెండి,నగలు మొదలైన వాటి అక్రమ రవాణాను అరికట్టడానికి ఈ జవాన్ల క్రియాశీలక పాత్రపోషిస్తున్నారని చెప్పారు.రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ 2022-23 ఎడాదిలో 604 మందిని మానవ అక్రమ రవాణా బారి నుంచి రక్షించి 207 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసిందని చెప్పారు. ప్లాట్ఫారమ్లు, రైల్వే ట్రాక్లు, రైళ్లపై నుంచి 873 మంది పురుషులు 543 మంది మహిళల ప్రాణాలను కాపాడారని తెలిపారు. 'ఆపరేషన్ మాతృశక్తి' కింద 158 మంది మహిళలకు రైళ్లలో, 220 మంది రైల్వే ప్రాంగణాల్లో ప్రసవాలు చేసి, అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని ఎంపీ విజయసాయిరెడ్డి తెలియజేశారు..

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ పీఎంపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 33/11 కెవి పీఎంపాలెం సబ్ స్టేషన్ లో గల 11 KV బక్కన్నపాలెం ఫీడర్ మరమ్మత్తు పనులు మరియు ఫీడర్ కు సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు, లైన్ మెయింటెనెన్స్ కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తులసీనగర్,అశోక్ నగర్, SC, ST లేఔట్, ఆర్ హెచ్ కాలనీ, ముస్లిం కాలనీ, మెయిన్ రోడ్ SBI నుండి చేపలమర్కెట్ ఏరియా తదితర ప్రాంతాలలో జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసురావు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు అందుకు వినియోగదారులు సహకరించ వలసిందిగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.అప్పల నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి జాతర మహోత్సవాలు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ జోన్-2 లో 5,7వార్డుల పరిధి మధురవాడ, స్వతంత్రనగర్ లో కొలువైఉన్న శ్రీలక్ష్మీ దేవి అమ్మవారి జాతర మహోత్సవాలు అలాగే 7వ వార్షికోత్సవ సందర్భంగా కలశ ప్రతిష్ట అంకురార్పణ ఘనంగా నిర్వహించారు. గురువారం నుంచి మొదలైన జాతర మహోత్సవాలు శనివారం ముగుస్తాయని, ఆదివారం మధ్యాహ్నం అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు వాసుపిల్లి బండియ్య, కార్యదర్శి బాలుపాత్రో తెలియజేశారు. స్థానిక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారని అన్నారు. అతిథులుగా విచ్చేసిన 5వవార్డ్ కార్పొరేటర్ మొల్లిహేమలత,రమణ దంపతులు, 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ,వెంకటరావు దంపతులు, టిడిపి రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి మొల్లిలక్ష్మణరావు, టిడిపి సీనియర్ నాయకులు వాండ్రాశి అప్పలరాజు, నమ్మి శ్రీను, పొట్టి ప్రసాద్, కనకదుర్గ ఈవెంట్స్.. కొర్రాయి సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర మహోత్సవ పూజాకార్యక్రమాలు ఆలయ అర్చకులు పూలఖండం గౌరీ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కోశాధికారి కొత్తాల శ్రీను,ఆర్గనైజింగ్ సెక్రటరీ దిబ్బశ్రీను,ఉప కోశాధికారి దాదిగౌరీశంకర్,అనుపోజు నాగరాజు,బావిశెట్టి జగన్, కరకాని ఈశ్వరరావు, జోగేశ్వరపాత్రో,ఈరోతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు హాజరుకాని ఎన్ఎంఆర్లు

యానాం. విజయభాను : కేంద్రపాలిత ప్రాంతమైన యానంలో వివిధ శాఖల్లో ఎంఎంఆర్లుగా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ విధులకు హాజరుకాకుండా సొంత వ్యాపారాల్లో పని చేసుకుంటూ వేతనాలు పొందుతున్నట్లు పలు పార్టీలకు చెందిన నాయకులు ఆరోపిస్తున్నారు రాజకీయ అండదండలు చూసుకుని విధులకు డుమ్మా కొట్టి సొంత వ్యాపారాలు చేసుకుంటూ అధికారులను బెదిరిస్తూ వారి ఇష్ట ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయకుండా కాలయాపన చేయడం వలన ఈ వ్యవహారం ఏళ్ల తరబడి జరుగుతుంది ఆయా శాఖలో పర్యవేక్షణ లోపం వలన ఎన్ఎంఆర్ ఉద్యోగులు వ్యాపారం చూసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని ఆరోపించారు.

దీనిపై దీనిపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసైకి పుదుచ్చేరి చీఫ్ సెక్రటరీ రాజీవ్ వర్మ కి ప్రజా పనుల శాఖ సి ఎస్ కి వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## మహిళల స్వయం సాధికారితే

# ప్రభుత్వ లక్ష్యం

కావాలన్న 45-60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళల సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం ఇప్పటివరకూ చేయూత పథకం ద్వారా 9 లక్షలమంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు వెల్లడి హిందుస్తాన్ యూనీలీవర్, ఐటీసీ లిమిటెడ్, రిలయెన్స్, అజియో, జీవీకే, మహేంద్ర, కాలాగుడి, ఇర్మా, నైనా, పీ అండ్ జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్న అధికారులు ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్ పార్కు, ఇ- కామర్స్, ఇ-మిర్చ, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, అనియన్ సోలార్ డ్రయ్యర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపిన అధికారులు.

గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్ ధర కంటే తక్కువకే అందించాలన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలతో సూపర్ మార్కెట్లు ఏర్పాటు జిల్లాకు కనీసం రెండు సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపిన అధికారులు మొత్తం 27 చేయూత మహిళా మార్టులు ఏర్పాటు ఒక్కో సూపర్ మార్టులో కనీసం నెలకు రూ.30 లక్షలు టర్నోవర్ లక్ష్యంగా ఏర్పాటు వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు డోర్ డెలివరీ, ఆన్లైన్ బుకింగ్, వాట్సప్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నామన్న అధికారులు మల్టీ నేషన్ కంపెనీలతో భాగస్వామ్యం వల్ల వారి ఉత్పత్తుల్లో కనీసం 8 నుంచి 25 శాతం మార్జిన్ ఉండేట్టు ఏర్పాటు చేశామని వెల్లడి కాకినాడ జిల్లాలో సామర్లకోటలో వస్త్ర పేరుతో ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ యూనిట్లో 200 మంది మహిళలకు ఉపాధి ట్రెండ్స్, అజియో వంటి కంపెనీలతో ఒప్పందం చిత్తూరు జిల్లా కురుబలకోటలో చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 3వేల కుటుంబాలకు చేయూత.

ఉపాధి హామీపైనా సమీక్ష

ఉపాధి హామీలో భాగంగా ఈ ఏడాది 1500 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యం ఇప్పటివరకూ 215.17 లక్షల పనిదినాల కల్పన పనిదినాల రూపంలో రూ. 5280 కోట్ల రూపాయలు ఉపాధిహామీ కింద ఖర్చు చేయాలని లక్ష్యం మెటీరియల్ రూపంలో రూ.3520 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని లక్ష్యం మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.8800 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యం గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా రావాల్సిన ఉపాధిహామీ డబ్బులు సుమారు రూ.880 కోట్లు రావాల్సి ఉందని తెలిపిన అధికారులు ఈ డబ్బులు తెచ్చుకోవడంపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్కులు పూర్తిచేయాలన్న సీఎం గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీల నిర్మాణం పైన కూడా దృష్టిపెట్టాలన్న సీఎం రోడ్ల నాణ్యతపైనా మరింత దృష్టిపెట్టాలన్న సీఎం రోడ్డు వేస్తే కనీసం ఐదేళ్లపాటు నిలిచేలా నాణ్యత పాటించాలి వేసిన మరుసటి సంవత్సరమే మళ్లీ రిపేరు చేయాల్సిన పరిస్థితి రాకూడదు ఆ మేరకు అధికారులు అన్ని చర్యలూ తీసుకోవాలన్న సీఎ ఇంజినీర్లు వీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం

ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి బసంత్ కుమార్, సెర్ప్ సీఈఓ ఏ ఎండి ఇంతియాజ్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బీసీలకు తెదేపా శాశ్వతంగా రుణపడి ఉంటుంది

బీసీ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు సామాజికంగా, రాజకీయంగా చేయూత అందించిన పార్టీ తెలుగుదేశమేనని చెప్పారు. కుమారుడు చనిపోయి బాధలో ఉన్న కుటుంబానికి పరిహారంలో వాటా అడిగిన వ్యక్తి మంత్రి అంబటి రాంబాబు అని చంద్రబాబు విమర్శించారు. బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఆర్థికసాయం సహా మృతుడి కుమార్తెను ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదివిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

"వెనుకబడిన వర్గాలే తెదేపాకు వెన్నెముక. బీసీలకు 24 శాతం రాజకీయ రిజర్వేషన్లు తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. ఆ నిర్ణయంతో బీసీ వర్గాల నుంచి ఎంతోమంది నేతలుగా ఎదిగారు. సమర్థ నాయకత్వం వచ్చింది. రాష్ట్రం ఉమ్మడిగా ఉన్న సమయంలోనే ఆదరణ పథకాన్ని అమలు చేశాం. బీసీ కులవృత్తులకు ప్రోత్సాహకాలు అందించాం. తెదేపా ఆవిర్భావానికి ముందు.. ఆ తర్వాత బీసీల స్థితిగతులను బేరీజు వేసుకోవాలి. బీసీలు లేకపోతే తెదేపా లేదు.. వారికి పార్టీ శాశ్వతంగా రుణపడి ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

# మిన్నంటిన రోదనల మధ్య శవపేటిక మోసిన సీఎం

వేశారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకోగానే రోడ్డు మధ్యలో అమర్చిన ఐఈడీ బాంబులను పేల్చారు. ఈ పేలుడు దాటికి మినీ బస్సు తునాతునకలైంది. రోడ్డుపై పది అడుగుల లోతు గొయ్యి పడింది. బస్సులోని 10 మంది డీఆర్జీ జవాన్లు అక్కడికక్కడే అసువులు బాశారు. డ్రైవరు తీవ్ర గాయాలతో మృతి చెందారు.

# కోరమండల్ కంపెనీ నిధులతో సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణం

సహకారంతో మరొక రెండు హాస్టల్స్ మిగిలిన ఆరు హాస్టల్స్ అభివృద్ధికి వివిధ సంస్థలు, యాజమాన్యాలు ముందుకు రావాలని కోరారు. అనంతరం దయాల్ నగర్ లో 23 లక్షల తో అభివృద్ధి చేసిన బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ బాగా వెనకబడిన పెదగంట్యాడ గ్రామంలో సి ఎస్ ఆర్ నిధులతో ఇటువంటి కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ చేపట్టడం చాలా

ఆనందంగా ఉందని అన్నారు . కోరమండల్ యాజమాన్యం వారు ఈ వసతి గృహాలను చాలా అధునాతనంగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్పర్సన్ పల్లా చినతల్లి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి , కోరమండల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.జ్ఞాన సుందరం, హైదరాబాద్ సి ఎస్ ఆర్ హెడ్ అమృత శ్రీవాత్సవ , డి ఐ సి జనవరి మేనేజర్ గణపతి, జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ మిల్టన్, కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి, విద్యార్థినులు, స్థానిక నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్త పీఆర్సీ నియామకంపై త్వరలోనే నిర్ణయం

ఉద్యోగులకు సంబంధించిన డబ్బుని మాత్రమే ప్రభుత్వం చెల్లించిందని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చట్టబద్ధంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.1800 కోట్ల బకాయిలు ఇంకా చెల్లించలేదని, అవి ఎప్పుడు చెల్లిస్తారో తెలియదన్నారు. పీఆర్సీ అరియర్స్ కూడా ఎంత ఇవ్వాలో లెక్కలు చూస్తామని అధికారులు చెప్పారని తెలిపారు. రూ.4కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని కొత్త పేస్కేల్స్ ఆమోదం నిలిపివేస్తారా? అని ప్రశ్నించారు. పోలీసుల, వైద్యశాఖలో పనిచేస్తున్న వారికి ఇచ్చే స్పెషల్ పే లకు కాలపరిమితి వద్దని చెప్పామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. కొత్త జిల్లా కేంద్రాల్లో 16శాతం హెచ్ఆర్ఏ ఉత్తర్వులు ఇవ్వాలని కోరామని తెలిపారు. సాధారణ బదిలీలు, వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీలపైనా త్వరలోనే నిర్ణయానికి వస్తామని మంత్రుల కమిటీ చెప్పిందని వివరించారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే వరకూ తమ ఉద్యమ కార్యాచరణ ఆపేది లేదని స్పష్టం చేశారు. రేపు జరగాల్సిన రౌండ్ టేబుల్ సమావేశం యదావిధిగా కొనసాగుతుందన్నారు. తమ ఉద్యమ ఫలితంగానే రూ.5,860 కోట్ల బకాయిలు ఇచ్చారని బొప్పరాజు చెప్పారు.

# చదువుతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు

### - నార్త్ కోస్టల్ జోన్ డీ.జీ.ఎమ్ హనుమంతు రావు




మద్రిపాలెం (విజయభాను న్యూస్) : చదువుతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నారాయణ కళాశాలల నార్త్ కోస్టల్ జోన్ డీ.జీ.ఏమ్ డీ.హనుమంతురావు పేర్కొన్నారు.ప్రధమ, ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో నారాయణ ఎన్.ఏ.డీ బ్రాంచ్ లో చదువుతున్న విద్యార్థులు నగరంలోనే అత్యధిక మార్కులు సాధించడం హర్షించ దగ్గ పరిణామం అన్నారు. ప్రధమ ఇంటర్ బైపీసీ లో ఏ.జోత్స్న 440 మార్కులకు గాను 432 మార్కులు, వీ. శ్రీ లిఖిత 440 కి 431 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ ఇంటర్ బైపీసీ లో ఎస్. నికిత 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి సిటీలోనే టాప్ స్కోర్ సాధించారన్నారు. నిపుణులైన అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణలో విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందిస్తున్నామని,నేటి ఫలితాలే దీనికి నిదర్శనం అని డీ.జీ.ఏమ్ హనుమంతు రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బైపీసీ డీన్ సిహెచ్. ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎం. జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ హయాంలోనే రాజాం అభివృద్ధి



రాజాం (విజయభాను న్యూస్) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాజాం పట్టణ, మండల అభివృద్ధి జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు అన్నారు. గురువారం రాజాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజాం పట్టణంలో ప్రధాన రహదారుల విస్తరణ, మండలంలో ప్రతీ ఇంటికి కుళాయి, ప్రతీ సచివాలయం వద్ద రూ. 1 కోటి తో పక్కా భవనాలు ఈ ప్రభుత్వ హాయం లోనే జరుగుతున్నాయని అన్నారు. ఇంటితో పాటు ఇంటి స్థలంలేని పేదవారికి పార్టీలతో సంబంధం లేకుండా ఇంటి పట్టాను, ఇల్లు బిల్లును మంజూరీచేస్తున్నామని వెల్లడించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఒక్క నయా పైసా అభివృద్ధి కూడా రాజాంలో జరుపలేదని వెల్లడించారు, సెల్ఫీ చాలెంజ్ తో ఫేక్ సెల్ఫీలు టీడీపీ నేతలు తీసుకోవడం హాస్య స్పదంగా ఉందని ఎద్దేవచేశారు. మేం చేసిన అభివృద్ధి సెల్ఫీలు తీస్తే సెల్ ఫోన్ మెమెరీలు చాలవని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

వైఎస్ఆర్ సీపీ నేతలు యాలాల వెంకటేష్, వంజరాపు విజయ్ కుమార్, గెడ్డాపు అప్పలనాయుడు, కోనారి అప్పారావు, ఓలేటి గణపతి తదితరులు పాల్గోన్నారు.

### శోకసంద్రంలో కిలగడ గ్రామం

## ఎల్ఐసి సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్ : ముంచంగిపుట్టు మండలం కిలగడ గ్రామంలో ఎల్ఐసి సుబ్బారావు ఆయన సతీమణి బుధవారం నాడు జరిగిన కార్ యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కిలగడ గ్రామంలో చేరుకుని సుబ్బారావు ఆయన సతీమణి భౌతిక కాయాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి స్వయానా అంతిమ యాత్రలో పాల్గొని దైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని సుబ్బారావు ఆయన సతీమణి మరణించడం చాలా బాధాకరమైన విషయమని కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు మాజీ మంత్రి వెంట అరకు పార్లమెంట్ ఆర్గనైజషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు,టీడీపీ సీనియర్ నాయకులు గడ్డంగి రామమూర్తి,స్థానిక సర్పంచ్ శివశంకర్, దారేల సర్పంచ్ పాంగి పాంగి పాండురంగ స్వామి,లక్ష్మపేట మాజీ సర్పంచ్ నారంజి ప్రసాద్,టీడీపీ నాయకులు మండి కిషోర్ కుమార్, కిల్లో లైకోన్ మురళి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యలు పరిష్కార వేదిక అవంతీ



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి నియోజకవర్గం – భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో లక్ష్మివారం భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ లలో ఉత్తమ సేవలు అందించినందుకు 9 విభాగాలకు గాను సర్పంచ్ లకు సన్మానించి సర్టిఫికెట్ లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భీమిలి మండలం లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తో ప్రతీ పంచాయతీ లో ఇప్పటి వరుకూ జరిగిన అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో గుర్తించిన పనులు పై ఆరా తీయడం తో పాటు పంచాయతీ సర్పంచ్ లను యంపిటిసి లను ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోని మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు.

కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీ గా రాష్ట్రంలో రెండో స్థానం విశాఖ జిల్లా లో మొదటి స్థానం మన భీమిలి నియోజకవర్గం లో భీమిలి మండలం కి చెందిన టి.నగరప్పాలెం నిలవడం చాలా సంతోషం గా ఉందని హౌసింగ్ విషయంలో (జగనన్న కోలనీ) నిర్మాణం విషయం లో ప్రథమ స్థానంలో నిలవడం చాలా హర్షించదగ్గ విషయం అని నేను నియోజకవర్గం కి యంయల్ఏ అయినా వాలంటీర్ గా నిరంతరం ప్రజలు మద్య తిరుగుతూ వారి సాదర బాధలు తెలుసుకొని పరిష్కారం చేయడం నా లక్ష్యం గా పెట్టుకోవడం జరిగిందని ప్రతీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంని నా దృష్టిలో కి ఏ సమస్య తీసుకువచ్చినా పరిష్కారం చేయ డంలో ఏనాడు అలసత్వం చూపలేదని ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని పార్టీలకు అతీతంగా నియోజక వర్గం అభివృద్ధి కి అందరూ కలిసికట్టుగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా అందరికి సమ పాలన అందిస్తున్నారని అర్హత ఉన్న వారందరూ 90 రోజుల్లో జగనన్న కోలనీ కి అప్లై చేసుకుంటే ప్రతీ ఒక్కరికీ ఇవ్వాలని సియం ఆదేశాలు కనుక మీ పంచాయతీ లలో వార్డులలో హౌసింగ్ కోసం నమోదు చేసుకునేలా నాయకులు తెలపాలని నియోజకవర్గం అభివృద్ధి కోసం సమస్యలు పరిష్కారం విషయమై జిల్లా సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తో మాట్లాడి త్వరి తగతిన పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని పేదవాడికి కావల్సింది రెండో విద్యా వైద్యం ఆ రెండు ఫ్యామిలీ ఫిజిషియన్ (ఇంటింటికి వైద్యం) నాడు నేడు తో ప్రభుత్వ పాఠశాలల ను కార్పోరేట్ స్కూల్ లా చేయడంతో పాటు విద్యా దీవెన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం లాంటివి పెట్టి పేదవాడికి విద్యను అందేలా చేసారని ప్రజలు మేలు కోరే ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారే అని అన్నారు. ఈ సమీక్ష సమావేశం లో డి ఎల్ డి ఎ. చైర్మన్ జెడ్పీ టి సి గాడు వెంకటప్పడు, ఎం పి పి వాసు రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎం పి పి బోని. బంగారు నాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెదబాబు, ఎం పి డి ఓ పి వెంకట రమణ, ఎం. ఆర్ ఓ కోరాడ. వేణు గోపాల్ మండలం ముఖ్య నాయకులు సర్పంచ్ లు ఎం పి టి సి లు పాల్గొన్నారు.

# 28వ సం॥లోకి అడుగుపెట్టిన బాలభాను విద్యాలయం

## విద్యార్థుల యోగక్షేమాలు, శ్రేయస్సులే తమ ఏకైక లక్ష్యము

### – బాలభాను పాఠశాల సిబ్బంది







**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచారిచే 1977లో న్యూ కాలనీలో ప్రారంభింపబడిన బాలభాను విద్యాలయం మాస్టర్ కంభంపాటి పార్వతీకుమార్ జగద్గురుపీఠ అంతర్జాతీయ భౌగోళిక అధ్యక్షులు జగద్గురుపీఠం వారి సత్ సంకల్పంతో మురళీ నగర్ నార్త్ ఎక్స్ టెన్షన్ లో సకల సదుపాయాలతో స్వంత భవనంలో 1996 ఏప్రిల్ 28వతేదీ నుండి విద్యాబోధన ప్రారంభించబడినది..

నేటికి 27సం॥లను పూర్తిచేసుకుని 28వ సం.. లోకి అడుగిడుతున్న సందర్భంగా పాఠశాల చైర్మన్ సి. హెచ్. ఎస్, రాజు విద్యార్థులకు విద్యనేర్చుకొనుటలో ఉత్సాహాన్ని యినుమడింప చేసే ఆధునిక విద్యావిధానాన్ని అబాకస్ వంటి నూతన ప్రక్రియ లతో ,విద్యా విధానలతో పిల్లలలో నిక్షిప్తంగా నున్న ప్రజ్ఞను వెలికితీసి తీర్చిదిద్దటమే తమ ఏకైక లక్ష్యంగా తెలియజేశారు.

కరస్పాండెంట్ బి.ఆర్.కే. రాజు మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె ఆశయాలకు అనుగుణంగా విద్యాబోధనతో పాటు పిల్లలను ఉత్తమపౌరులుగా సమాజానికి తమ వంతు సేవ చేయుటకు తగిన సంస్కారాలు అందింపబడుచున్నాయని తెలిపారు.

ప్రిన్సిపాల్ శుభశ్రీ ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలభాను విద్యాలయం క్రమశిక్షణ కు మారుపేరు అని పూర్వ విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇంకా ఎన్నో రంగాలలో తమ ప్రతిభను చూపిస్తూ, సమాజ సేవకు తమ వంతు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. కమిటీ సభ్యులు కె. సిహెచ్. గురు ప్రసాద్ మాస్టర్ కంభంపాటి పార్వతీ కుమార్ విద్యాలయ అభివృద్ధి కి వారు చేసిన సేవలను కొనియాడారు. కమిటీ సభ్యులు సి. హెచ్. సత్యదేవ్ విద్యాలయ అభివృద్ధి కార్యక్రమ విషయంలో వచ్చిన అవకాశం మాస్టర్ ఇ. కే తనకు అందించిన అదృష్టంగా భావిస్తున్నానని హృదయపూర్వకంగా తన సంతోషాన్ని వెలిబుచ్చారు.

యు. సి. హెచ్. బి. వర్మ, పార్వతీ బాలభాను విద్యాలయ పురోభివృద్ధికి తమ వంతు కర్తవ్యాన్ని, బాధ్యతలను నిర్విరామంగా కొనసాగిస్తామని ఆనందంగా ప్రకటించారు. వైస్ ప్రిన్సిపాల్ మనో రమణి బాలభాను విద్యార్థుల యోగక్షేమాలు, శ్రేయస్సులే తమకు లక్ష్యమని తెలియజేశారు.







## ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల లో శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల విజయకేతనం...



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : 2023 మార్చిలో జరిగిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల లో శ్రీ కాశ్యప్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాదించి విజయ భేరి మ్రోగించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు రాపర్తి భవ్య 988 మార్కులు (వైజాగ్ సిటి ఫస్ట్), బైపీసీ లో మామిడి యమున 948 మార్కులు, ఎంఇసీ లో మహమ్మద్ ఫిరోజ్ 953 మార్కులు, సీఇసీ లో పి.రేణుక 850 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు చింతపల్లి మురళి 461 మార్కులు, బైపీసీ లో ఎం. దుర్గ క్రిష్ణ వాసంతి 420 మార్కులు, ఎంఇసీ లో దాడి రష్మీ 446 మార్కులు, సీఇసీలో ఇ.భాగ్యశ్రీ 424 మార్కులు సాధించారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఇసీ, సీఇసీ గ్రూపులతో పాటు జాతీయ మరియు రాష్ట్రీయ పోటీ పరీక్షలకు సీనియర్ అద్యాపకులు అందించిన శిక్షణతో మా విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని సెక్రటరీ కరస్పాండెంట్ టి. రవి శంకర్ వర్మ తెలిపారు. ఈ విజయానికి కారకులైన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్ధులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

బైపీసీ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు రాబోయే ఈఏపీ సెట్ & నీట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి జాతీయ స్థాయిలో మంచి కళాశాలలో సీటు పొందుతారని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. అదే విధంగా ఎంపీసీ లో అధిక మార్కులు సాధించిన విద్యార్ధులు ఐఐటీ మరియు ఎన్ఐటిలలో మంచి కళాశాలలో సీటు పొందుతారని తమ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. సత్యనారాయణ, డైరెక్టర్ యస్.ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టీ, మోహన్, అద్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ కందుల ఆధ్వర్యంలో 32వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమం

విశాఖపట్నం, విజయభాను న్యూస్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం లో నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు చేపడుతున్న కార్యక్రమం పవనన్న ప్రజాబాట కార్యక్రమం గురువారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు దంపతులు దుర్గాలమ్మ గుడి, ఆంజనేయ స్వామి ఆలయం, సంపత్ వినాయక టెంపుల్ సందర్శించి పూజలు నిర్వహించారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా 35 వ వార్డులో పూర్ణ మార్కెట్ ఏరియా, ప్రసాద్ గార్డెన్, కల్లు పాకలు వంటి ప్రాంతాలలో పర్యటించారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటి గడపగడప వెళ్లారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి జరగబోయే మంచిని ఆయన ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ కచ్చితంగా ముఖ్యమంత్రి కావాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలపై పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన నాయకులు చేస్తున్న పోరాటాలను కూడా ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో అధికార మార్పు తప్పదని స్పష్టం చేశారు. జనసేన వెంటే ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రఘు, త్రినాథ్, లక్ష్మి, అర్జున, గాజుల శ్రీను పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాలులో శశి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : ఇంటర్ ఫలితాలులో జీ వి ఎం సీ భీమిలీ జోన్ రెండవ వార్డ్ సంగివలస శశి కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్లు శశి విద్యాసంస్థలు చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల్ కృష్ణ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులు కు గాను బి.సాయి ప్రణీత 988 మార్కులు,కె.తేజ భరత్ 987,ఇ. గౌతమ్ కె.వి.ఎస్. చైతన్య ,పి.నాగసాయి నిఖిత,బి.చరణ్ 986 మార్కులు సాధించారనీ తెలిపారు. అంతేకాకుండా 980 పైగా 37 మంది,970 పైగా 91 మంది,950 పైగా 180 మంది సాధించినట్లు చెప్పారు. బైపిసి విభాగంలో సి.హెచ్ హర్షవర్ధన్ 988 మార్కులు సాధించగా,పి.డి శివ నాయుడు 986మార్కులు,980 పైగా 11 మంది,970 పైగా 25 మంది 950 పైగా 62 మంది సాధించారనీ అన్నారు. కాగా జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో వై. ప్రశాంతి, టిపివిఎస్ నాగ సాయిరాం, పి.పూజిత రాం,సి.హెచ్ హరి సాత్విక,పి.వి వర్ధన్ 470 మార్కులు కు గాను 465 మార్కులు సాధించారనీ అన్నారు.అదేవిధంగా 460 పైగా 85 మంది,450 పైగా 218 మంది మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో కె.టి షణ్ముఖ శ్రీ బి.శ్రీవల్లి,వై.తేజశ్రీ, 440 మార్కులు కు గాను 435 మార్కులు సాధించారనీ, 430 పైగా 19 మంది,400 పైగా81 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యార్థినీ,విద్యార్థులను , అధ్యాపక బృందం ను అకాడమిక్ డైరెక్టర్ మేకా క్రాంతి సుధ అభినందించారు.

# విజయభాను

## సంపాదకీయం

### మిగతాప్రపంచానికి మరీ పట్టదు

రణక్షేత్రం సూడాన్‌నుంచి 'ఆపరేషన్ కావేరి' పేరిట భారతీయులను స్వదేశానికి చేర్చే కార్యక్రమం వేగం పుంజుకుంది. కేంద్ర విదేశాంగశాఖ ఆధ్వర్యంలో భారత వైమానికదళం, నావికాదళం ఆ దేశంలో ఉన్న నాలుగువేలమందిని వెనక్కుతెచ్చేందుకు రంగంలోకి దిగాయి. విడతలవారీగా వస్తున్నవారికి వసతి సౌకర్యాలు కల్పించి, స్వరాష్ట్రాలకు చేర్చేందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాలు ఏర్పాట్లు చేసుకున్నాయి. ఉత్తర ఆఫ్రికాదేశమైన సూడాన్‌లో రాజకీయాధిపత్యం కోసం యుద్ధం చేసుకుంటున్న ఇద్దరు సైనిక జనరల్స్, డెబ్బైరెండుగంటల యుద్ధవిరామానికి దయతో అంగీకరించిన నేపథ్యంలో, అన్ని దేశాలూ తమ పౌరులను, దౌత్యసిబ్బందినీ సత్వరమే స్వదేశాలకు తరలించుకోవడానికి ప్రయాసపడుతున్నాయి. సూడాన్‌లో ఎక్కువమంది పౌరులు ఉండి, విమానసౌకర్యాలున్న అమెరికా, బ్రిటన్, సౌదీ అరేబియా వంటి కొన్ని దేశాలతో సమన్వయం చేసుకుంటూ, వాటి విమానాలను కూడా వాడుకుంటూ భారతదేశం తనపౌరులను వేగంగా తరలిస్తున్నది. భయానకమైన పరిస్థితుల మధ్య సూడాన్ ఓడరేవు వరకూ పౌరులను రోడ్డుమార్గంలో తరలించడం చాలా కష్టమవుతున్నదట.

యుద్ధం ఆరంభమైన పదిరోజుల్లోనే దేశం మరింత నాశనమైంది. ఇళ్ళు, ఆస్పత్రులు, విద్యుత్ కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా దేనికీ మినహాయింపులేకుండా ప్రతీచోటా యుద్ధం సాగుతున్నందున, సర్వవ్యవస్థలు, సౌకర్యాలు నాశనమైనాయి. నడివీధిలో, ఇళ్ళమధ్యన కూడా కాల్పులు జరుగుతూంటే, క్షిపణులు వచ్చిపడుతూంటే సామాన్యులు ఆకలితోనే ఉండిపోవాల్సివస్తున్నది. దేశంలో అతిముఖ్యమైన ల్యాబరేటరీ ఉన్నచోట యుద్ధం జరుగుతూండటం ప్రపంచ ఆరోగ్యసంస్థకు భయం కలిగిస్తున్నది. పోలియో, మీజిల్స్ సహా అనేక వ్యాధులకు సంబంధించిన జీవ నమూనాలు అక్కడ ఉన్నందున, దాడుల్లో అవి బయటకువస్తే వినాశనం జరుగుతుందని సంస్థ హెచ్చరిస్తున్నది.

వందలాదిమంది పౌరుల మరణానికీ, వేలాదిమంది పొరుగుదేశాలకు వలస పోవడానికీ కారణమైన ఈ ఇద్దరు జనరల్స్ చేయిచేయీ కలిపి రెండేళ్ళక్రితం సైనికకుట్రతో అధికారం చేజిక్కించుకున్నవారు. 1956లో బ్రిటన్‌నుంచి స్వాతంత్ర్యం సంపాదించుకున్నా, అపారమైన వనరులు, బంగారు గనులున్న పాపానికి సూడాన్ ఎన్నడూ సుస్థిరంగా, ప్రశాంతంగా ఉండలేకపోయింది. తిరుగుబాట్లు, అంతర్యుద్ధాలు తప్ప, ప్రజాస్వామ్యం వాసనలు చవిచూడలేకపోయింది. ముప్పయేళ్ళపాటు బషీర్ నియంతృత్వపాలనను అనుభవించిన ప్రజలు 2019లో తిరుగుబాటుచేసి ఆయనను గద్దెదింపి ప్రజాపాలన కోసం ఆశపడ్డారు. మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొని, ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్నప్పుడు 2021లో జనరల్ బుర్హాన్ సైనిక కుట్రతో అధికారాన్ని చేజిక్కించుకున్నారు. ఆర్ఎస్ఎఫ్ అనే పారామిలటరీ అధినేతగా ఉన్న మరో జనరల్ మహ్మద్ అమ్దన్ దగలో ఆ కుట్రకు ఇతోధికంగా సహకరించారు. మధ్యంతర ప్రభుత్వాన్ని కూలదోసిన వీరిద్దరి మధ్యా సైనికబలగాల ఏకీకరణకు సంబంధించిన ప్రతిపాదన విషయంలో వివాదం తలెత్తి, ఈ యుద్ధం రాజుకుంది. సైన్యం చేతిలో ఉన్న బుర్హాన్ దేశాన్ని ఏలుతూంటే, తన చేతుల్లో ఉన్న పారామిలటరీని విలీనం చేసిన తరువాత తన గతి ఏమిటన్నది అమ్దన్ అనుమానం. తనను దగాచేయడానికే దేశాధినేత కుట్రపన్నుతున్నాడని నమ్మిన దగలో, తన ఆర్ఎస్ఎఫ్ బలగాలతో సైన్యంతో యుద్ధం ఆరంభించాడు. సూడాన్ మరోమారు యుద్ధం అంచుల్లోకి పోబోతున్నదన్న హెచ్చరికలు చాలా నెలలుగా ఉన్నా సందేశాలు హితవులు తప్ప ఐరాసవంటివి ప్రత్యక్షంగా రంగంలోకి దిగి వీరిద్దరి మధ్యా సయోధ్య కుదర్చే ప్రయత్నాలేవీ చేయలేదు. ఇప్పుడు భీకరయుద్ధంతో దేశం నాశనమై, వందలాదిమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్న తరువాత చాలా దేశాలు శాంతివచనాలు వల్లిస్తున్నాయి. అంతర్యుద్ధాన్ని నివారించడానికే తాము మధ్యంతర ప్రభుత్వాన్ని కూల్చామని రెండేళ్ళక్రితం ప్రకటించిన ఇద్దరు సైనికాధినేతలు దేశాన్ని ఇప్పుడు అదే దుస్థితిలోకి నెట్టారు. మధ్యంతర ప్రభుత్వమే ఉండివుంటే దేశంలో ఈ ఏడాది చివరికల్లా ఎన్నికలు జరిగి ప్రజాప్రభుత్వం ఏర్పడివుండేది. దానిని ఆచరణసాధ్యం చేస్తామని హామీ ఇచ్చినవారు, దేశాన్ని యుద్ధక్షేత్రంగా మార్చి, సమీప భవిష్యత్తులోనూ ఆ అవకాశం లేకుండా చేశారు. తమ పౌరులను స్వదేశానికి తరలించుకున్న తరువాత సూడాన్ ఊసు ఇక మిగతాప్రపంచానికి మరీ పట్టదు.

# నిరుపయోగంగా కనకాలపేట స్టేడియం



యానాం : విజయ భాను కేంద్రపాలిత ప్రాంతమైన యానంలో అన్ని అంగులతో సర్వ సుందరంగా తీర్చిదిద్దిన కనకాలపేట మినీ స్టేడియం ఇందుకు పనికిరాకుండా నిరుపయోగంగా పడి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు 2019లో ప్రజా పనుల శాఖ ద్వారా కనకల పేటలో కోటి 82 లక్షలతో నిర్మించిన మినీ స్టేడియం క్రీడలకు పనికిరాకుండా నిరుపయోగంగా పడి ఉండడం పట్ల గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అలాగే దాని నిర్మించిన కాంట్రాక్టర్కు సగం బిల్లులు చెల్లించి మిగిలిన బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేయడం వలన కాంట్రాక్టర్ తీవ్రంగా నష్టపోయే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా స్టేడియం ను క్రీడలకు అణువుగా ఉండేలాగా అన్ని చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

నిరుపయోగ పడి ఉన్న ఈ మినీ స్టేడియంలో క్రీడా పోటీలు నిర్వహించే లాగా అన్ని చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

# జాతీయ పురస్కారానికి సోమ శేఖర శర్మ ఎంపిక



యానాం గోపాల్ నగర్ కి చెందిన ప్రముఖ కవి విశ్రాంత గ్రేడ్ 1 హిందీ ఉపాధ్యాయులు తాతపూడి సోమశేఖర శర్మ కు జాతీయ సాహిత్య సంబరాల నుంచి ఆహ్వానం లభించింది. ప్రదానం ఈ నెల 30న హైదరాబాద్ లోని తెలుగు వెలుగు సాహిత్య వేదిక, యస్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పురస్కరాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆ సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు, శర్మకు వ్యక్తి గత పుర

స్కారం, వండర్ వరల్డ్ రికార్డు ధ్రువపత్రాల జరుగు తుందని ఈ ఆహ్వానం అందించారు.

ఈ సందర్భంగా తోటి కవులు, బంధువులు, గ్రామస్తులు శర్మకు అభినందనలు తెలిపారు

# సమాజ మార్పులో ఎడిటర్స్ పాత్ర కీలకం

## - జేఎన్టీయూ విసి ప్రసాదరాజు - ఘనంగా ఎడిటర్స్ లోగో ఆవిష్కరణ



కాకినాడ, ఏప్రిల్ 27: సమాజానికి మార్పునకు ఉపయోగ పడే వార్తలను అందించడంలో ఎడిటర్స్ (సంపాదకుల) పాత్ర అత్యంత కీలకమని కాకినాడ జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ డాక్టర్ జివిఆర్ ప్రసాద్ రాజు అన్నారు. ఈ సందర్భంగా విసి ప్రసాద్ రాజు సమక్షంలో ఎడిటర్స్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. గురువారం ఎడిటర్స్ అసోసియేషన్ ఆవిర్భావ, లోగో ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం జేఎన్టీయూలోని విసి చాంబర్ వద్ద ఉన్న సెనేట్ హాలులో జరిగింది.

ఈ కార్యక్రమానికి ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పితాని రాము అధ్యక్షుడు వహించగా విసి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ పత్రిక సంపాదకులు తమ కింది విలేకరులు సేకరించిన వార్తలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజాహితానికి ఉపయోగపడంగా మార్పు చేయడంలో వారి పాత్ర చాలా కీలకమన్నారు. ఆవేశ పూరిత వార్తలు రాయవద్దని, ఆలోచనపూర్వంగా రాసి మన్నల్ని పొందాలని విసి సూచించారు. ఎన్నో కష్టం నష్టాలను వ్యయా ప్రయాసలను కూర్చి వారే సొంతంగా పత్రికలను, చానళ్లను నడుపుతున్న సంఘటనలు ఉన్నాయని వాటిని ప్రజల దగ్గర చేర్చడంలో వారి నేర్పరితనం బయటి కనిపిస్తుందన్నారు. ప్రస్తుత తరుణంలో పత్రిక నిర్వహణ చాలా కష్టంగా ఉందని ఆయన తెలిపారు. పత్రిక తరపున అతను సంపాదకుడుగానే ఉంటాడని సంపాదన మాత్రం అతనికి ఉండదని చెప్పారు. గతంలో కార్పొరేట్ సంస్థలకు చెందిన వాళ్లు ఎడిటర్లను నియమించుకొని పత్రికలను / ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలను నిర్వహించేవారని ప్రస్తుతం అనుభవం ఉన్న వారే వాటిని స్వతహాగా ఏర్పాటు చేసి నిర్వహించడం పట్ల ప్రసాదరావు ఆనంద వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ఎడిటర్స్ లోగోను ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్ట్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఎడిటర్స్ లేదా విలేకరులకు గాని ఇబ్బందులు తలెత్తితే వాటిని పరిశీలించేందుకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాలు, యూనియన్ నాయకులు పుర్రె శ్రీనాథ్, వల్లూరు నానాజీ, కే జయశ్రీను, శ్రీధర్ పితాని రాము, పిఎస్ఎం కృష్ణంరాజు, డి అంజిబాబు, పెంటపాటి చంద్రశేఖర్, డి మోహన్, జి శోభన్ బాబు, దుర్రాని, వర్మ, వి దుర్గారావు, వైసీపీ నాయకులు జే రామశర్మలు అమూల్యమైన సందేశాలను అందించారు. అనంతరం సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించి సలహాలను తీసుకున్నారు.

# జగనన్న కాలనీ నిర్మాణం వేగవంతం చేయండి

## - జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీలను వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆనందపురం మండలం గిడిజాలలో నిర్మిస్తున్న ఫేజ్-??, ఫేజ్-??? జగనన్న కాలనీలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫేజ్-??లో నిర్మిస్తున్న మొత్తం 855 ఇండ్లలో 538 వివిధ దశలో ఉన్నాయని, 317 ఇండ్లకు గ్రౌండ్ లెవెల్ పనులు మొదలు పెట్టాలన్నారు.

ఫేజ్-లో 1390 ఇండ్లకు గాను 1325 ఇండ్లు ఇప్పటికే మొదలుపెట్టి వివిధ దశలో ఉన్నాయని, 65 ఇండ్లకు నిర్మాణం మొదలు పెట్టలేదని, అవి కూడా త్వరతిగతిన మొదలు పెట్టాలని కమిషనర్ ఆదేశించారు.

అవసరమైతే అధనంగా కార్మికులను ఉపయోగించి పనులు వేగవంతం చేయాలని, సెంట్రింగ్ మెటీరియల్ ఎక్కువగా సిద్ధం చేసుకోవాలన్నారు. కాంట్రాక్టర్ కు కావలసిన మౌలిక వసతులు కల్పించాలని, ఐసిఐసిఐ బ్యాంక్ కు సంబంధించిన పెండింగులను పరిష్కరించాలని, ప్రతి ఇల్లు మ్యాపింగ్ జరగాలన్నారు. లే అవుట్ లలో ముఖ్యంగా మౌలిక వసతులైన వార్డు కార్యదర్శుల కార్యాలయం, హాస్పిటల్, లైబ్రరీ తో పాటు రోడ్లు, కాలువలు,



ప్రహరీ నిర్మాణం, వీధి లైట్లు లాంటివి కల్పించేందుకు అంచనాలు సిద్ధం చెయ్యమని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, పిడి(యుసిడి) పాపు నాయుడు, వివింఆర్డిఏ ప్రధాన ఇంజినీరు శివప్రసాద్ రాజు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

# ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్క క్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్భాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహా మహోత్సవం ఏర్పాట్లు చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బంధు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయుద్వాలతో,
అక్షింతాల - ఆశ్వీరవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని
- అగ్నిహోమము చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు

# గ్రామ అభివృదే లక్ష్యంగా గుడ్ మార్నింగ్ గంకల

**- 48వ వార్డులో 24×7 మంచి నీటి కోసం తవ్విన్న గుంతలు పూడ్చే పనులలో పాల్గొన్న గంకల**

**- వార్డ్ అంతటా పనులు నిర్వహించేదుకు రోడ్డు సర్వే చేయించిన గంకల**

**- కార్మికులతో కలిసి ఇంజినీరింగ్ పనులలో పాల్గొని ఆదర్శంగా నిలుస్తున్న గంకల**



కంచరపాలెం (విజయభాను న్యూస్): గ్రామ అభివృదే గుడ్ మార్నింగ్ గంకల లక్షమని 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అన్నారు.48వ వార్డులో జై భారత్ నగర్,ఇందిరానగర్,శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాలలో గురువారం నాడు కార్మికులతో కలిసి గంకల కవిత అప్పారావు వార్డులో పర్యటన చేసి 24ఐ7 మంచి నీటి పనులు కోసం తవ్విన గుంతలు కోసం మరమ్మతులు పనులలో నేరుగా పాల్గొని పార చేత బట్టి పనులలో పాలు పంచుకొని గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ 48వ వార్డు పరిధిలో గల కొండ వాలు ప్రాంతాలు,చిన్న చిన్న వీదులలో 24ఐ7 మంచి నీటి పనులు కోసం తవ్విన గుంతలు కోసం మరమ్మతులు పనులు నిర్వహణ జరగలేదని వాటి వలన వాహదారులకు,పాదాచారులకు ఇబ్బంది వాతావరణం ఏర్పడుతుందని,పలు చోట్ల ఇబ్బందులు పై వచ్చిన పిర్యాదు మేరకు అధికారులకు ఇచ్చిన వినతి మేరకు పనులు ప్రారంభించడం జరిగిందని ఈరోజు వార్డులో జరుగుతున్న పనులను నేరుగా పర్యవేక్షణ చేసి పనులలో పాలు పంచుకోవడం జరిగిందని,ఈ మరమ్మతులు పనులు పూర్తి అయితే గ్రామంలో చిన్న చిన్న విధులలో ఉన్న పాదాచారులకు,వాహనదారులకు ఊరటనిస్తుందని అన్నారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని ఈరోజు ఆ పనులలో నిమగ్నం అయ్యి పారందర్శకంగా పనులు నిర్వహణ చేయాలనీ పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల తక్షణమే చర్యలు చేపట్టి అధికారులతో పర్యటన చేయించి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

జలుమూరు : మండలంలోని ప్రతి గ్రామంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులకు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి వాన గోపి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా చేపట్టాల్సిన పనులను వేగవంతం చేసి ఇంటింటికి తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. ఒక్కో మండలానికి 270 నుంచి 300 వరకు ఇల్లు వచ్చాయని, ఎవరైనా కొత్తగా ఇల్లు కట్టుకోవడానికి ఇంట్రెస్ట్ ఉంటే సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని కలిసి నమోదు చేసుకోవాలని అన్నారు. హౌసింగ్ అధికారులు పాజిటివ్ దక్పథంతో పనిచేయాలని సూచించారు. వంశధార అధికారులు గైర్హాజరపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ రెగ్యులేషన్ సమయంలో సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని, సమావేశానికి వచ్చిన సభ్యులకు వంశధార అధికారులు హాజరు కాకపోతే ఎలా అని నగరికటకం ఎంపిటిసి బగ్గు రామకష్ణ ఆగ్రహించారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఓ దామోదరరావును ఎమ్మెల్యే ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే మండల అభివద్ధి సాధ్యమవుతుందన్నారు.

## నేడు మంత్రి గుడివాడ కార్యక్రమాన్ని విజయవంతము చేయండి

## నాయకులు, కార్యకర్తలకు జడ్పిటిసి పైలా పిలుపు



పరవాడ (విజయభాను న్యూస్) : నేడు ఉదయం 8:30 గంటలకు పరవాడ మండలం తానాం గ్రామంలో సుమారు రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పలు ప్రారంభోత్సవ, శంఖుస్థాపన జరుగుతాయనీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ మరియు అనకాపల్లి ఎంపీ డాఎఎ భీసెట్టి వెంకట సత్యవతి,ఎమ్మెల్సీ వరుదు కల్యాణి విచ్చేయుచున్నారు అని పరవాడ జడ్పిటీసి సభ్యులు పి.యస్ .రాజు పేర్కొన్నారు.. అనంతరము మైలాన్ కంపెనీ వారి నిధులు సుమారు ఒక కోటి పదిహేను లక్షల రూపాయలు నిధులతో నిర్మించిన కమ్యూనిటీహాలు భవనానికి ప్రారంభోత్సవం మరియు జలజీవన్ మిషన్ లో భాగంగా తొంభై లక్షల రూపాయలు నిధులతో నిర్మించబోయే రక్షిత మంచినీటి వాటర్ టాంక్ కి శంఖుస్థాపన కార్యక్రమంలో అతిథిలు అందరూ పాల్గొంటారు అని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపిపీ పైలా వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ ,జెడ్పీటీసీ పి.ఎస్.రాజు ,వైస్ ఎంపీపీలు బంధం నాగేష్, బూస అప్పలరాజు , సర్పంచ్ లు,ఎంపీటీసీ లు హాజరు కానున్నారు అన్నారు..కావున వైసిపి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీ లు, ముఖ్య నాయకులు, నామినేటెడ్ పదవులు లో ఉన్నవారు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గోనీ విజయ వంతము చేయాలాని ఈ సందర్భంగా జడ్పిటిసీ పియస్ రాజు కోరారు..

# దళితుల అభ్యున్నతి సంక్షేమానికి కృషి చేసింది తెదేపా : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు ఘుప్పిస్తూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో విధ్వంస ఖాండకు తెరలేపారని మండిపడుతూ దళితుల అభ్యున్నతి సంక్షేమానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ అని కోండ్రుఒక ప్రకటన లో పేర్కొన్నారు,

ఎస్సీ,ఎస్టీల సాధికారత అంటే వారికి ఉపాధి అవకాశాలు మరియు వారి నివాస ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించడం,కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అలాంటి చర్యలేమీ చేపట్టడం లేదని కోండ్రు ఆరోపించారు,జగన్ వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దుచేశారని,అందులో 28 పథకాలు దళితులకు చెందినవేనన్నారు,వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ప్రజా స్వేచ్ఛను హరిస్తున్నారాన్నారు, ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కనుమరుగైందన్నారు,నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని దళిత ద్రోహిగా చిత్రీకరించేందుకు తెరవెనుక నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని కోండ్రు ఆరోపించారు,దళిత డాక్టర్ నుంచి దళిత డ్రైవర్ వరకు అందరూ ప్రభుత్వ దాష్టీకానికి బలైనవారే అన్నారు,ఎస్సీ అధికారి

అచ్చెన్న చనిపోతే జగన్ ఎందుకు మాట్లాడరు అని కోండ్రు ప్రశ్నించారు,

చట్టపరమైన హక్కులు దళితులకు అందకుండా చేసిన దిక్కుమాలిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు,అందరికీ ముద్దులు పెట్టి, ఒక్క చాన్స్ అని అడిగి,ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని, ఎస్సీల ఇళ్లలో ఇద్దరు పిల్లలుంటే ఒక్కరికే అమ్మ ఒడి ఇస్తున్నారు,తెలుగుదేశం పార్టీ పేదల ఇళ్లలో, ఎస్సీల ఇళ్లలో ఎంత మంది పిల్లలు ఉన్నా ఉన్నత స్థాయి విద్యను అందించిందన్నారు,

ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నందమూరి తారకరామారావు అంబేద్కర్ కు నిజమైన వారసుడని కోండ్రు అన్నారు, ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఉన్నప్పుడే నాటి కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ కు భారత రత్న ప్రకటించిందన్నారు,దళితుడైన కేఆర్ నారాయణను రాష్ట్రపతిగా గెలిపించింది టీడీపీయేనని గుర్తుచేశారు, దళితుల పట్ల అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసింది కూడా టీడీపీయేనని కోండ్రు అన్నారు,జస్టిస్ పున్నయ్య ఇచ్చిన 42 రికమెండేషన్లను తెలుగుదేశం పార్టీ ఆమోదించిదన్నారు, గత తెదేపా హయాంలో అమరావతిలో భారీ అంబేద్కర్ విగ్రహం స్మృతి వనం ఏర్పాటుకు నిర్ణయం చేస్తే,అధికార వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కోండ్రు మండిపడ్డారు,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులేమయ్యాయని కోండ్రు ప్రశ్నించారు,గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దళితులు హాయిగా ఉన్నారని,వారిపై ఎలాంటి దాడులు జరగలేదని గుర్తు చేశారు,వైసీపీ ప్రభుత్వంలో మాత్రం దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు.

అట్రాసిటీ కేసులు దళితులను పీడించే వారిపైన పెట్టాలి కానీ, వైసీపీ మాత్రం ఆ చట్టాన్ని దుర్విని యోగం చేయడమే కాకుండా,దళితులపైనే కేసులు పెడుతోందని కోండ్రు ఆరోపించారు,దేశంలో ఇలాంటి పరిస్థితి మన రాష్ట్రంలో తప్ప ఇంకెక్కడా లేదని ఘాటుగా విమర్శించారు,టీడీపీ దళితులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం చూసి ఓర్వలేక పోతుందన్నారు,

టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఉపయోగపడే చాలా పథకాలు తీసుకువస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని దూరం చేసిందన్నారు,డా.బీ.ఆర్.అంబేద్కర్ పేరు మీద విదేశీ విద్యా దీవెన ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకోడానికి ప్రోత్సహిస్తే, ప్రస్తుత సీఎం జగన్ మోహన్ రెడ్డి దాని పేరు మార్చడమే కాకుండా, విద్యార్థులకు లోన్లు ఇవ్వడం కూడా మానేశారని అన్నారు,దీనివల్ల విదేశాలకు వెళ్లిన విద్యార్థులు అప్పుల పాలవుతున్నారని,అసలు దళితులకు జగన్ ఏం చేశారని విదేశీ విద్యాదీవెనకు ఆయన పేరు పెట్టుకున్నారని కోండ్రు ప్రశ్నించారు, ఇక బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయంబర్స్మెంటు తీసేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు,ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్ పరిస్థితి దారుణంగా ఉందని కోండ్రు ఎద్దేవా చేశారు,

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని వైసీపి ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రమణ్యం ని హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే సన్మానం చేసి పాలాభిషేకం చేశారన్నారు, సుబ్రమణ్యం కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం చేసింది టిడిపి అన్నారు.

దళిత మహిళ నాగమ్మ ను కిరాతకంగా హత్య చేస్తే టీడిపి నాయకులు పోరాడారని, పోరాడిన ఎస్సీ నాయకులు ఎంఎస్ రాజు, అనిత పైనే ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టారాన్నరు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పరిపాలనలో ఎప్పుడూ ఎస్సీల పై దాడులు జరగలేదని కోండ్రు అన్నారు, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని కోండ్రు మురళీమోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి

### - బీజేపి నేత కేఎన్ఆర్



గాజువాక (విజయభాను న్యూస్): తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి చిరులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శ్రీ పద్మావతి అమ్మవారిని శ్రీ గోవిందరాజులస్వామి వారని శ్రీ వరాహస్వామి వారని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం చాలా ఆనందంగా వుందని అన్నారు.

## ఘనంగా దుర్గమాంబ పండుగ మహొత్సవం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ గండివానిపాలెం ప్రజల అరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ దుర్గమాంబ అమ్మవారి పండుగ అంగరంఘ వైభవంగా జరిగింది.. భక్తులు అందరూ వేకువజాము నుండి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసారు...దీంట్లో బాగంగా సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, వైసిపిజిల్లా యువజన విభాగం కార్యదర్శి మరియు సచివాలయం కన్వీనర్ నందవరపు శ్రీనువాస్ మరియు పంచాయితీ పరిదిలో గల వైసిపి శ్రేణులు అందరూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు...అనంతరము వైసిపి నాయకులు, శ్రేణులు అద్యక్షన ఏర్పాటుచేసిన జబర్దీస్త్ వారిచే మేగా డ్యాన్స్ షో కు విశేష స్పందన లభించింది... స్దానిక ప్రజలు నాయకులు, కార్యకర్తలుతో గండివానిపాలెం కిక్కరించు కుపోయింది...ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తథితర్లు పాల్గోన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ నవోదయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** ఇంటర్ పరీక్ష ఫలితాల్లో గురుద్వార్ వద్ద గల శ్రీ నవోదయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ బిశెట్టి రాము డీన్ బిశెట్టి ప్రసాద్ తెలిపారు గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...

ఇంటర్ సెకండియర్ పరీక్షల్లో కే రితిక 990/1000 జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు జ్ సుకాయ 981/1000 శృతి పట్నాయక్ 980/1000 బైపీసీలో సెకండ్ ఇయర్ భార్గవి 980/1000 సాయి చందన శ్రీ 978/1000 జూనియర్ ఎంపీసీలో శ్రీనిధి 464/470 టీ.సాత్విక 462/470 జ్ రాణి 461/470 జూనియర్ బైపీసీలో ఆర్.అన్యవి 430/440 తాయభ 430/440 హర్షవర్ధన్ 427/440 మార్కులు సాధించినట్లు తెలిపారు.తమ విద్యార్థులు విజయం సాధించిన పట్ల విద్యార్థులు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పిఎం స్కూల్ రైసింగ్ ఆఫ్ ఇండియా ఎన్నికైన కొయ్యూరు జిటిడబ్ల్యూఎ పాఠశాల



**కొయ్యూరు, విజయభాను న్యూస్ :** 2023- 24 విద్యాసంవత్సరంకు గాను పిఎం స్కూల్ రైసింగ్ ఫర్ ఇండియాకు కొయ్యూరు జిటిడబ్ల్యూఎ బాలుర పాఠశాల ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిబిఎన్.మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఒకేషనల్ కోర్సులు, కంప్యూటర్ ఎడ్యుకేషన్, డిజిటల్ లేబ్రెరీ, మాథ్స్ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయోలజి ల్యాబ్, స్పోర్ట్స్, గేమ్స్ స్పెషల్ కోచింగ్ ప్యాకల్టీ నూతన ఆవిష్కరణ కొరకు ఏటిఎల్ టింకరింగ్ ల్యాబ్ వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో తమ పాఠశాలల ప్రవేశాల కొరకు 3వ తరగతి 80, 4వ తరగతి 60, 5వ తరగతి 60, 6వ తరగతి 40, 7వ తరగతి 25, 8వ తరగతి 40 దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మన్నారు. ప్రవేశాల కొరకు మే 1 నుండి ప్రారంభమౌతుందని, కావున విద్యార్థుల తల్లిదండ్రులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## గంగా పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** విశాఖ పట్టణంలోనే కాదు, గంగా పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమం వద్ద 3 రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ.

విశాఖపట్నంలో నిత్యం అన్నదానాలు నిర్వహిస్తున్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు, గంగా పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమం వద్ద వచ్చిన భక్తులకు, నారాయణ సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సూరా డ. అప్పారావు మాట్లాడుతూ...

గంగా పుష్కరాలకు ప్రయాగ పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులకు 3 రోజులపాటు, రోజుకి 2000 మంది వరకు, మహా అన్నదానం చేయాలని సంకల్పించాం. అన్ని దానాలలోకి అన్నదానం చాలా గొప్పది, నిత్య అన్నదానం, లక్ష్యంగా విశాఖపట్నం నందు ఉన్న వివేకానంద సంస్థలో ప్రతి రోజు అన్న దానాలు నిర్వహి స్తున్నాం. నిజంగా పుష్కరాలకు వచ్చిన భక్తులకు కూడా నారాయణ సేవలను అందిం చాలని సంకల్పంతో ఈ మహా అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ గంగా పుష్కరాలకు ఈ మహా అన్నదానానికి సహాయం చేసిన దాతలు, కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల తాతాజీ, మట్టపల్లి. హనుమంతరావు, లీడర్ పేపర్ అధినేత వి.వి.రమణ మూర్తి, ప్రముఖ సంఘ సేవకులు, కేసనపల్లి. నరసింహారావు, డాక్టర్. సీఎంఏ జహీర్ అహ్మద్, ప్రముఖ సంఘ సేవ కులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ, కళా హాస్పిటల్ డాక్టర్.పి.వి.రమణ మూర్తి ఈ మహా అన్నదానానికి సహాయాన్ని అందించారు. వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాం.

ఈ అన్నదాన కార్యక్రమాలకు సేవలు అందిస్తున్న వారు, వివేకానంద సంస్థ గౌరవ సభ్యులు, గజపతి స్వామి, సభ్యులు పి.నల్ల రాజు, వి..దానయ్య, వి.తాతబ్బాయి, అప్పారావు, నూకాలమ్మ, శ్రీరామ్ మొదలైన సభ్యులు పాల్గొన్నారు.

## అనందపురం మండలం సర్వే సభ్య సమీక్ష సమావేశం లో అవంతీ



**ఆనందపురం, విజయభాను న్యూస్ :** ఆనంద పురం మండల పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయినముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం లో బాగంగా మండలం లో ఈ నాలుగు ఏళ్ళలో మండలం లో అందించిన సంక్షేమ పథకాలు అమలు పై అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు నిర్మాణాలు చేపడుతున్న సిసి రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ రైతు భరోసా కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణాలు పై ఆరా తీశారు.అనంతరం మండలం లో గల పంచాయతీ లలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని నాయకులు ను అడిగి తెలుసు కొని వాటిని త్వరితగతిన పూర్తి అయ్యేలా దృష్టి సారించాలని సూచించారు.

అవంతి మాట్లాడుతూ గత నాలుగు ఏళ్ళుగా ఆనంద పురం మండలం లో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు గా పని చేయడం జరిగిందని రాభోయేది ఎండాకాలం కనుక మండలం లో ప్రజలు ఇబ్బంది పడకుండా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని నియోజకవర్గం లో పార్టీలకు అతీతంగా ఆరోగ్యశ్రీ సేవలు ఎవరికి అవసరం అయినా విశాఖ జిల్లా లో నేను భాద్యత తో చేయిస్తానని జూన్ 1 తేదీ నాటికి బిల్డింగ్ లు నిర్మాణాలు పూర్తి చేస్తామని దీని విషయం లో నాయకులు ప్రత్యేక శ్రద్ద వహించాలని అలాగే ఈ నాలుగు ఏళ్ళలో మన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు పై ప్రజలు కు తెలిసేలా ప్రచారం చేయాలని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో బాగంగా గుర్తించిన దీర్ఘకాలిక సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు నూతన సచి వాలయాలు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




రాజాం (విజయభాను న్యూస్) : ప్రస్తుత వేసవి తీవ్రతను తట్టుకుని, ప్రజలను ఉపశమనం పొందేందుకు చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ఆనందంగా ఉందని రాజాం పట్టణ సీఐ రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలో పాలకొండ రోడ్డులో స్నేహ అసోసియేషన్ ప్రధాన సభ్యులు అంబికా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు . రాజాం లో ప్రస్తుతం ఎండ తీవ్రత చాలా హెచ్చుగా ఉందని పట్టణంలో ప్రధాన కూడలి లలో విస్తృత స్థాయి లో చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఉపేంద్ర, మున్సిపల్ కమిషినర్ డీటీవీ కృష్ణారావు, కొత్త సాయి ప్రసాంత్ కుమార్, కొత్తా రమేష్ , మహంతి సత్యనారాయణ , నరసయ్య , పెంకి చైతన్య కుమార్, పొట్నూరు లక్ష్మణరావ , ముదిలి రమణ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసీ విద్యార్థినికి 980

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ద్వితీయ సంవత్సరం బై పి సీ విద్యార్థిని చింతపల్లి మంజు 980 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచారని ఇన్ఛార్జ్ ప్రిన్సిపల్ బి పి శ్రీనివాసరావు తెలియజేశారు. ఎం పి సి లో మైలపల్లి.మనోజ్ కుమార్ 960 మార్కులు పొంది రెండవ స్థానం పొందారని అన్నారు.

# టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ

**జిల్లా టి బి నియంత్రణ అధికారిణి డాక్టర్ శారధాబాయి**



**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, విజయభాను న్యూస్ :** పౌష్టికాహారం అధికంగా తీసుకోవడం వల్ల టీ బి వ్యాధిని త్వరితగతిన నయం చేసుకోవచ్చని లెప్రసీ ఎయిడ్స్ మరియు టిబి కంట్రోల్ అధికారిణి డాక్టర్ శారదాబాయి అన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రిలోని యూనిట్ లో టీ బి వ్యాధిగ్రస్తులకు సుమారు 180 మందికి గోధుమపిండి, చోడి పిండి, కందిపప్పు, బెల్లం, మంచి నూనె, శెనగలు, పెసరపప్పు, తదితర వస్తువులను ఉచితంగా అందజేశారు. రెండు వారాలకు మించి దగ్గు జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీ బి పూర్తిగా నయం అవుతుందన్నారు.

కార్యక్రమంలో స్థానిక డాక్టర్ ప్రశాంతి, టీవీ యూనిట్ పర్యవేక్షకులు, ఫార్మసిస్టు, సూపర్వైజర్స్, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**గాజువాక, విజయభాను న్యూస్ :** ప్రజలకు ఆధార్ సేవలు అందించాలని ఉద్దేశంతో వినాయక్ నగర్ వుడా కాలనీ ఆదర్శ్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటుచేసిన ఆధార సహాయ కేంద్రాన్ని గాజువాక మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదర్శ్ స్కూల్లో గురువారం ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఆదర్శ్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. 20 రోజులు పాటు కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ఆదర్శ స్కూల్ యాజమాన్యం తెలిపింది.

ఈ కార్యక్రమంలో ఆదర్శ్ స్కూల్ ప్రిన్సిపల్ కె ఎస్ ఎస్ సి హెచ్ వి మహాలక్ష్మి, గాజువాక టి డి పి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, గాజువాక తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు,విశాఖ పార్లమెంటరీ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు. నేమాని జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ నూతన డిఎస్పీగా కె.వి. సత్యనారాయణ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ నూతన డిఎస్పీగా కె.వి.సత్యనారాయణను నియమిస్తూ సర్కార్ ఉత్తర్వులును జారీ చేసింది...ఈయన ఇప్పటి వరకు ఏలూరు దిశ పోలీసు స్టేషన్ లో డిఎస్పీగా పదవిబాద్యతలు నిర్వర్తించి సాదరణ బదిలిలో బాగంగా పరవాడ డిఎస్పీగా విచ్చేసియున్నారు..ఈయన ఇంకా విధుల్లో చేరాల్సి ఉంది..

# మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఇంటర్ విద్యార్థిని



ములగాడ (విజయభాను న్యూస్): ఇంటర్ ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మకూరు అఖిలశ్రీ (16) పరీక్ష తప్పిందని మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి త్రినాధపురంలో గురువారం ఈ సంఘటన చోటు చేసుకుంది. మల్కాపురం సి ఐ బి.లూధరబాబు తెలిపిన వివరాల ప్రకారం.......జీవీఎంసీ 62వార్డ్ త్రినాధపురంలో కుటుంబంతో నివాసముంటున్న ఆత్మకూరు అఖిల శ్రీ గాజువాకలోని గాయత్రీ కళాశాల లో ఇంటర్ ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతుంది. అయితే ఇటీవల విడుదల అయిన ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం 12గం లకు ఫ్యాన్ హుక్ కి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం మేరకు మల్కాపురం సి ఐ లూథర్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం కె జి హెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు..ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కస్తోమైజిడ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డ్రైవ్ స్థానిక జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, పాడేరు నందు నిర్వహించ బడింది. ఈ జాబ్ డ్రైవ్ నందు యోకోహామా టైర్ కంపెనీ పాల్గొని ఇంటర్వ్యూస్ నిర్వహించారు. ఈ డ్రైవ్ నందు 34 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారని 08 మంది సెలెక్ట్ అయ్యారని జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సుజాత గారు,ప్లేస్మెంట్ విభాగం,కళాశాల సిబ్బంది మరియు ప్లేస్ మెంట్ ఎగ్జిక్యూటివ్ యం. సతీష్ కుమార్ ఏ డి ఎస్ డి ఇ పి.గంగజీ జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిలి కస్తూరిభా పాఠశాలకు ఇంటర్లో సత్ఫలితాలు

## ప్రిన్సిపాల్ గంగా కుమారి



భీమునిపట్నం, విజయ భాను న్యూస్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో భీమిలి కస్తూరిభా బాలికా విద్యాలయంకి ద్వితీయ సంవత్సరంలో 78 శాతం, ప్రధమ సంవత్సరంలో 61 శాతం ఉత్తీర్ణత వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ గంటా. గంగా కుమారి తెలియ జేశారు. బైపీసీ గ్రూప్ ఒకటే ఉందని అన్నారు. 32 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 25 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 1000 మార్కులకు గాను 900 మార్కులు దాటిని వారు 5 గురు విద్యార్థినిలు, 850 మార్కులు దాటిన వారు 4గురు విద్యార్థినులు ఉన్నారని చెప్పారు. అందులో పి. లహరి అనే విద్యార్థినికి 960 మార్కులు వచ్చి పాఠశాల టాపర్ గా నిలిచారని, మండలంలో ఉత్తీర్ణత టాపర్ జాబితాలో లహరికి స్థానం లభించడం పట్ల ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేసారు. అదేవిదంగా ప్రధమ సంవత్సరంలో ఎన్. సాయి కావ్య అనే విద్యార్థినికి 407 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచిందని చెప్పారు. వీరంతా పేద కుటుంబాల నుండి వచ్చిన సరస్వతి ఆణిముత్యాలని, కస్తూరిబా పాఠశాలలో ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతో ఆర్థిక భరోసా ఇస్తుందని అన్నారు. చదువులోనే కాకుండా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో కూడా పిల్లలకు ఉన్నతమైన కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని .ప్రతీ తల్లిదండ్రులు తన పిల్లల ఉన్నతమైన ఉజ్వల భవిష్యత్ కోసం కస్తూరిబా పాఠశాలలో చేర్పించే విధంగా ఆలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ గంగా కుమారి విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ ఫిర్యాదుల అధారిటీ ప్రజలకు ఎంతో భరోసా

## మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : పోలీస్ కంప్లైంట్ అథారిటీ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ కోరారు. జిల్లాస్థాయి పోలీస్ కంప్లైంట్ అథారిటీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అథారిటీ వలన పోలీసు అధికారుల వలన ఎవరికైనా సరైన న్యాయం జరగకపోయినా, దర్యాప్తు ఇలా అనేక అంశాల్లో ఫిర్యాదు చేసి బాధితులు లబ్ధి పొందవచ్చునని అన్నారు. నగరంలోని రామ్ నగర్ లో గల తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పోలీస్ ఫిర్యాదుల అథారిటీ సేవలు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. పోలీస్ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడిన, ప్రాథమిక, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే ప్రజలు పోలీస్ ఫిర్యాదుల అథారిటీలో ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. పోలీసుల సేవల్లో బాధితులకు ఎవరికైనా అన్యాయం జరిగిన అథారిటీ దృష్టికి తీసుకెళ్లవచ్చునని తెలిపారు. విశాఖ ప్రధాన కార్యాలయంగా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు పోలీస్ ఫిర్యాది అథారిటీని ప్రభుత్వం నియమించిందని మంత్రి శ్యాం ప్రసాద్ తెలియజేశారు. అథారిటీ చైర్ పర్సన్ గా రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి ఏ వరప్రసాద్ సభ్యులుగా రిటైర్డ్ డిఎస్పి రంగరాజు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ రజినీకాంత్ రావు, శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు పి జగన్ మోహన్ రావులను ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు. అదేవిధంగా రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా ఏడు జిల్లాలకు, గుంటూరు జిల్లా కేంద్రంగా ఐదు జిల్లాలకు, కర్నూలు జిల్లా కేంద్రంగా 8 జిల్లాలకు పోలీస్ కంప్లైంట్ అథారిటీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని చెప్పారు.

# ఉచిత నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన



రాజాం (విజయభాను న్యూస్) : జి ఎమ్ అర్ ఐ టి రాజాం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మునకలవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక సేవా శిబిరము లో భాగంగా గురువారం గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రాజాం జి ఎమ్ ఆర్ కేర్ ఆసుపత్రి వారి సౌజన్యముతో కంటి పరీక్షలు నిర్వహించగా, గ్రామ సర్పంచి వావిలపల్లి చంద్రశేఖర్రావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. 50 మందికి పైగా కంటి రోగులు ఈ శిబిరం లో వైద్య సేవలు వినియోగించుకున్నారు. అనంతరం గ్రామంలో బహిరంగ మలవిసర్జన పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సామాజిక బాధ్యతగా భావించి బహిరంగ మలవిసర్జన ను చేయరాదని, తద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వుంటాయని ప్రజలకు తెలియజేసారు. ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె.వి. ఎస్. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో 50 మంది ఎన్. ఎస్. ఎస్. వలంటీర్లు తమ సేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం పట్ల హర్షం



**కొయ్యూరు, విజయభాను న్యూస్ :** పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి గురువారం కొయ్యూరు మండల పరిధిలోని ఉన్న అన్ని ప్రభుత్వ పాఠాశాల్లో గల ఉపాధ్యాయులను కలిసి పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించి మద్దతు తెలిపినందుకు...

ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో...

మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామ మూర్తి, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, ఐటిడిపి ఇంచార్జి కూరుజు శ్రీను, పాడేరు నియోజవర్గ మహిళా కార్యదర్శి ఏలూరు రత్నం, మండల మహిళా నాయకు రాలు కె.వరలక్ష్మీ, కార్యదర్శి బంటు లక్ష్మణ్, మండల బిసి సెల్ అధ్యక్షుడు పక్కుర్తి కృష్ణ, టిఎన్ ఎస్ఎఫ్ అధ్యక్షుడు పొట్టుకూరి సన్యాసిరావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వజ్రపు రమణ, టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బుద్ధరాళ్ల పండు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై మేయర్కు వినతిపత్రం సమర్పించిన

## 38వ వార్డు అధ్యక్షులు గోడి నరసింహాచారి, కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : మన వార్డులో ఉన్నటువంటి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది రేపు జరగబోయే కౌన్సిల్ సమావేశంలో ఎట్టి పరిస్థితిలో మా 38వ వార్డుకి ౦ండు సంవత్సరాలు అవుతున్న ఎటువంటి అభివృద్ధి జరగ డం లేదని విషయాన్ని లికిత పూర్వకంగా ఇవ్వడం జరిగింది మొన్న కమిషనర్ కి ఇచ్చాము. ఈరోజు గౌరవ మేయర్ ఇచ్చాము రేపు కౌన్సిల్లో తీర్మానం చేసి ఈ రెండు నెలల్లోనే మన వార్డు అభివృద్ధి పథంలో అయ్యేటట్టు చేస్తామని అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు

మీ గోడి విజయలక్ష్మి 38వ కార్పొరేటర్ మీ గోడి నరసింహాచారి 38వ వార్డు అధ్యక్షులు.

# గంటా శ్రీనివాసరావు రాక కోసం భీమిలీ నియోజకవర్గ ఓటర్ల ఎదురుచూపు

## వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



**ఆనందపురం, విజయభాను న్యూస్ :** టీడీపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు మళ్లీ భీమిలి నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు. గతంలో టిడీపి కి కంచు కోటలా ఉండే భీమిలి నియోజకవర్గం గంటా శ్రీనివాసరావు హయాం తర్వాత ఒకింత పార్టీ వెనుకబడిందని ఆయన అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, అభివృద్ధి లేమి వల్ల ఆ ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు మళ్లీ టి డి పి కి తమ ఆదరాభిమానాలు చూపిస్తున్నారని తెలిపారు. గంటా శ్రీనివాసరావు ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని దానికి ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శమన్నారు. గతంలో భీమిలి ఎమ్మెల్యేగా గెలిచిన గంటా శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టి సుమారు రూ.2600 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు నియోజక వర్గంలో ప్రతీచోట చేపట్టి రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దారని అన్నారు ఆ తర్వాత భీమిలిలో అభివృద్ధి కొరవడిందని దాంతో మళ్లీ గంటా శ్రీనివాసరావు రాకతోనే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని భీమిలి వాసులు గట్టిగా నమ్ముతున్నారని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ టి డీ పి తరఫున గంటా శ్రీనివాసరావు భీమిలీ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తే అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించడానికి నియోకవర్గవాసులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

### డయాబెటిస్‌ను తగ్గించే

# నల్ల మిరియాల డ్రింక్...

ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందికి వస్తున్న వ్యాధుల్లో డయాబెటిస్ ఇప్పుడు అగ్రస్థానంలో కొనసాగుతోంది. టైప్-1 కన్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఇందుకు కారణాలు కూడా అనేకం ఉంటున్నాయి. జన్యువుల ప్రభావం, జీవనం, ఆహార శైలిలో మార్పులు, దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం ఇలా కారణమేమున్నా నేడు అధిక శాతం మంది టైప్-2 డయాబెటిస్ బారిన పడి ఇతర సమస్యలను కూడా కొని తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో వారు నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పౌష్టికాహారాన్ని తగిన సమయానికి తీసుకోవడం అనివార్యంగా మారింది. అయితే వీటితోపాటు నల్ల మిరియాలతో చేసే ఓ డ్రింక్‌ను రోజూ తాగడం వల్ల కూడా డయాబెటిస్‌ను నియంత్రించుకోవచ్చు.

అంతేకాదు బరువు తగ్గేందుకు, శరీర నొప్పులు తగ్గించుకునేందుకు, శక్తి కోసం, మలబద్ధకాన్ని నివారించేందుకు, డీహైడ్రేషన్‌కు గురి కాకుండా, ఆకలిని కంట్రోల్ చేయడానికి, ఎముకల బలం కోసం కూడా ఈ డ్రింక్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇప్పుడు నల్ల మిరియాల డ్రింక్‌ను ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.



**కావల్సిన పదార్థాలు...**

నీరు - 2 కప్పులు
నల్ల మిరియాల పొడి - 2 టీస్పూన్లు
ఉప్పు - తగినంత
గులాబీ పువ్వు రెక్కలు - కొద్దిగా

**తయారీ విధానం...**

ఒక చిన్న బౌల్‌లో 2 కప్పుల నీటిని తీసుకుని అందులో 2 టీస్పూన్ల నల్ల మిరియాల పొడిని వేసి బాగా కలపాలి. అనంతరం ఆ ద్రవాన్ని మరిగించాలి. కొద్దిగా మరిగాక అందులో కొంత ఉప్పు, కొన్ని గులాబీ పువ్వు రేకులను వేయాలి. అనంతరం మళ్లీ ఆ ద్రవాన్ని మరిగించాలి. ద్రవం మరిగాక దాన్ని దించి గోరు వెచ్చని స్థితి వచ్చే వరకు చల్లార్చాలి. తరువాత వడకట్టి తాగేయాలి. అయితే ఈ డ్రింక్‌ను నిత్యం రెండు సార్లు తీసుకుంటే ఇంకా మంచి ఫలితం కనిపిస్తుంది.

## అజీర్ణం, గ్యాస్ సమస్యలకు చెక్ పెట్టండిలా..!

ఆహారం తిన్న వెంటనే కడుపులో ఇబ్బందిగా ఉందా? అంతకు ముందు తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవలేదా? వెంటనే ఓ టాబ్లెట్ వేసుకున్నారా? అయితే ఆగండి, ఎందుకంటే టాబ్లెట్ కాకుండా పూర్తి సహజ సిద్ధమైన పదార్థాలను తీసుకుంటూ అజీర్ణాన్ని, అసిడిటీని ఎలా తగ్గించుకోవచ్చో ఇప్పుడు చూద్దాం.

1. కేవలం ఒక 5, 6 తులసి ఆకులను తీసుకుని వాటిని బాగా నమలండి. ఇవి కడుపులో ఏర్పడే ఇబ్బందులను, అజీర్ణాన్ని, గ్యాస్ సమస్యలను తొలగిస్తాయి. జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తాయి. తులసి ఆకుల్లో యాంటీ అల్సర్ గుణాలు ఉన్నాయి. ఇవి గ్యాస్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్‌లను తగ్గిస్తాయి.

2. కొన్ని పుదీనా ఆకులను తీసుకుని నమిలినా, వాటిని మరిగించి తయారు చేసిన ద్రవాన్ని తాగినా జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి. పొట్టలో చల్లదనాన్ని పెంచడంలో పుదీనా బాగా ఉపయోగపడుతుంది. కడుపునొప్పి కూడా తగ్గుతుంది.


3. కరివేపాకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. 2, 3 కరివేపాలకు బాగా నమిలితే జీర్ణ ప్రక్రియ మెరుగు పడుతుంది. కడుపులో ఏర్పడే ఇబ్బందులన్నీ తొలగిపోతాయి.

4. ఆహారం ఎక్కువగా తిన్నారా? అయితే కొన్ని తమలపాకులను నమలండి. ఇవి జీర్ణప్రక్రియను వేగవంతం చేసే ఎంజైమ్‌లను ఎక్కువగా విడుదల చేస్తాయి. దీని వల్ల తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. గ్యాస్ వంటి సమస్యలు తలెత్తవు.

5. వాము ఆకులను నమిలినా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. గ్యాస్ట్రిక్ జ్యూస్‌లను విడుదల చేయడంలో వాము ఆకు ఉపయోగపడుతుంది. వికారం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు వాము ఆకు చక్కగా పనిచేస్తుంది.

# అధిక బరువును తగ్గించే గోరువెచ్చని నీరు..!

ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం తగినంత నీటిని తాగమని వైద్యులు చెబుతారు. నీటిని సరైన మోతాదులో తాగడం వల్ల మనకు ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి. శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ద్రవాలు నియంత్రణలో ఉంటాయి. అయితే రోజుకు సరిపడా నీటిని తాగడం తప్పనిసరే అయినా, ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగితే ఇంకా ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



1. ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగితే శరీరంలోని విష పదార్థాలన్నీ బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి. జీర్ణక్రియ మెరుగు పడుతుంది.

2. మెటబాలిజం ప్రక్రియ మెరుగు పడుతుంది. దీని వల్ల శరీరంలో అదనపు క్యాలరీలు చేరవు. మనం తినే ఆహారం నుంచి ఎప్పటికప్పుడు విడుదలయ్యే క్యాలరీలను శరీరం ఖర్చు చేస్తుంది.

3. కండరాల నొప్పులు, ఒళ్లు నొప్పులు తగ్గిపోతాయి. ప్రధానంగా రుతు సమయంలో మహిళలకు వచ్చే సమస్యలు అంతగా బాధించవు.

4. బరువు వేగంగా తగ్గాలనుకునే వారు నిత్యం ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం ప్రక్రియ వేగవంతమవుతుంది. దీంతో అదనంగా ఉన్న క్యాలరీలన్నీ త్వర త్వరగా ఖర్చయిపోతాయి.

5. రక్త సరఫరా మెరుగు పడుతుంది. శరీరంలోని అవయవాలన్నింటికీ రక్తం సరిగ్గా అందుతుంది. వ్యర్థ పదార్థాలు కూడా తొలగించబడతాయి.

6. వృద్ధాప్య ఛాయలు కనిపించవు. యాంటీ ఏజింగ్ లక్షణాలు తగ్గిపోతాయి.

ప్రధానంగా మహిళలకు ఇలా నీటిని తాగడం ఎంతో మేలు చేస్తుంది.

# దివ్యౌషధం.. చెరుకు రసం

**-చెరుకులో పుష్కలంగా పోషకాలు**
**-శక్తినివ్వడంతోపాటు చల్లదనం ఇస్తుంది**
**-సులువుగా జీర్ణక్రియ**
**-నిత్యం గ్లాసు రసం తాగితే ఎంతో మేలు**



కల్తీ లేకుండా స్వచ్ఛమైన పానీయాల్లో కొబ్బరి బోండం ఒకటి కాగా.. రెండోది చెరుకు రసం. అనాదిగా వస్తున్న చెరుకు రసాన్ని అన్ని కాలాల్లో తయారు చేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో దీని విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. ప్రస్తుతం పల్లె, పట్టణం తేడా లేకుండా చెరుకు రసాన్ని విక్రయిస్తున్నారు. ధర అందుబాటులో ఉండి, ఆరోగ్యాన్ని ఇచ్చే చెరుకు రసంలో పోషకా పుష్కలంగా ఉన్నాయి. మండుటెండల నుంచి ఉపశమనం పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుంది.

**ఉపయోగాలు ..**

-చెరుకు రసంతో అలసట తీరడమే కాకుండా మూత్ర సమస్యను నివారిస్తుంది.

-రక్తంలో చక్కర శాతం తగ్గి..కళ్లు తిరుగుతున్నట్లు అనిపించినప్పుడు చెరుకు రసం తాగితే ఉపశమనం పొందవచ్చు.

-ప్రతి నిత్యం గ్లాసు రసం తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది.

-ఇందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే జీర్ణశక్తి సులువుగా అవుతుంది.

-ఇందులో ఉత్తమ రకం లోహం లభ్యమవుతుంది. అది త్వరగా రక్తంలో కలిసిపోయి రక్తహీనతను దూరం చేస్తుంది.

-చెరుకు రసాన్ని మరిగించి తాగినట్లయితే మలబద్ధకం ఉండదు.

-చెరుకు రసంలో అల్లం కలిపి తాగితే గొంతు గరగర నుంచి ఉపశమనం పొందవచ్చు.

-పచ్చకామెర్ల వ్యాధిగ్రస్తులు ఈ రసం తాగితే ఎంతో మేలు. కామెర్లను చాలావరకు కంట్రోల్ చేస్తుంది.

-ఇందులో విటమిన్ బి ఉన్నందున దీన్ని సర్వశ్రేష్టమైన సర్వ్ టానిక్ అని అంటారు.

-వాంతులు జరిగినప్పుడు దీన్ని తాగితే సమస్యను నివారిస్తుంది.

# సుఖవంతమైన నిద్రతో ఆరోగ్యం



నిద్ర సుఖమెరగదు. ఎక్కడ పడుకుంటే ఏం అనుకునే వాళ్ళ సంఖ్యం ఎక్కువే కానీ ఎలా పడితే అలా పడుకుంటే ఉన్న నిద్ర కాస్త ఎగిరిపోతుంది. పరిసరాలను మైమరచి కునుకు తీయాలంటే మెత్తని పరుపు ఉండాల్సిందే. ఆదమరచి నిదుర పోవడంలో ఉండే ఆనందం అంతా ఇంతా కాదు. పానుపు మెత్తగా ఉండే సౌకర్యంగా ఉంటే ఇక మీ ఇంట్లో టీవీ చుట్టూ ఎవరూ చేరరు. అంతా మంచంమీదే కబుర్లు చెప్పుకుంటారు.

అంత మహిమ గల పరుపులు ఏమున్నాయనేగా మీ సందేహం! దూది పరుపులు, పీచు పరుపుల స్థానానే ఇప్పుడు మార్కెట్‌లో టెక్నాలజీ పరుపులు సిద్ధమై పూరిస్తున్నాయి. పడుకోగానే మెత్తగా కూరుకుపోయే మెమెరీ ఫోమ్ పరుపులొచ్చాయి. మేఘాలలో తేలిపోతున్న అనుభూతినిచ్చే లాటెక్స్ పరుపులున్నాయి. ఎలా కావాలంటే అలా మనల్ని ఒదిగిపోయేలా చేసే ఎల్రక్టిక్ పరుపులొచ్చాయి. నిజంగానే గాలిలో తేలేలా చేసే గాలి పరుపులూ ఉన్నాయి.

**మీరు మెచ్చేట్లు..**

మీకు ఎలాకావాలంటే అలా ఒదిగిపోయే పరుపు కావాలంటే మెమొరీ ఫోమ్‌ని ఎంచుకోవాల్సింది. మీ బరువు ఆకారాన్ని బట్టి పరుపు దానంతట అదే అడ్జెస్ట్ అవుతుంది. అంతేకాకుండా ఇది ఉష్ణోగ్రతకు అనుగుణంగా మార్పులు చెందుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద సాఫ్ట్‌గాను తక్కువ ఉష్ణోగ్రత వద్ద గట్టిగాను మారుతూ ఉంటుంది. అంటే మీ బాడీ టెంపరేచర్, మీ శరీరాకృతి, బరువులను బట్టి మీకు సౌకర్యంగా తన రూపును మార్చుకుంటుంది. ఇది నిజంగా ఒక అద్భుత సృష్టి అనే చెప్పాలి.

దీనివల్ల చాలా లాభాలు కూడా ఉన్నాయి.ఈ ఫోమ్ బెడ్ మీద ఎంత మంది పడుకున్నా అందరికీ కమ్‌ఫర్ట్‌గా ఉంటుంది. సాధారణంగా భార్యాభర్తలు పడుకున్నపుడు ఇద్దరి బరువూ ఒకేలా ఉండదు కనుక ఇద్దరిలో ఎవరో ఒకరు కదులుతూనే ఉంటారు. ఇది మరొకరికి విసుగ్గా ఉంటుంది. ఈ మెమొరీ బెడ్ పై పడుకుంటే ఈ సమస్యలే ఉండవు. ఎందుకంటే ఎవరి బరువుకు తగ్గట్టు వారి ఆకృతి ఏర్పడిపోతుంది కనుక. చాలా మంది నిద్దర్లో మెడ పట్టేసింది, నడుం పట్టేసిందని అంటుం టారు. కాని ఈ ఫోమ్ మీ మెడ, నడుంనొప్పులను ఇట్టే తీసేస్తుంది.వెన్నుముకకు మంచిది. మొత్తానికి ఇది మీ తలనుండి కాళ్ళ వరుకు ఎంతో సపోర్టింగ్‌గా ఉం టుంది. ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ బెడ్ చాలా ఖరీదేమో అనుకోకండి. సామాన్యులకు కూడా దీని ధర అందుబాటులోనే ఉంది.

మీ వెంటే

మూవింగ్ బెడ్‌పైపై పడుకుంటే బంతిలా ఎగురుతారు.దీనిలో స్ప్రింగ్ లు ఉండవు కాని బౌన్స్ అవుతారు. దీనిలో ఎక్కువ పొరలు ఉండడం వలనే ఇది ఇంత మెత్తగా ఉండడానికి కారణం.గదిలోని ఉష్ణోగ్రతను బట్టి దాని తత్వాన్ని మార్చుకుంటుంది.ఇది చాలా తేలికగా ఉండడం వలన ఎక్కడికె%నా తీసుకువేళ్ళే అవకాశం ఉంటుంది. నిద్రలేమితో బాధపడుతున్న వారికిది సరైన మందు. డాక్టర్లు కూడా వీటినే వాడమని చెబుతున్నారు.

ఎయిర్ బెడ్

ఒకసారి ఈ బెడ్‌పై పడుకుంటే మరే బెడ్‌పై పడుకోడానిక ఇష్టపడరు. ఈ బెడ్ మొత్తం ఖరీదైన యాంటీ మైక్రో బయల్ కాటన్‌తో కప్ప బడి ఉంటుంది. దీని అడుగు భాగంలో గ్రిప్‌టైట్ నాన్ స్లిప్ అమర్చి ఉంటుంది. బెడ్‌ని శుభ్రం చేసుకునేటప్పుడు ఈ కవర్‌ను తీసేయొచ్చు. ఇది గాలితో నిండి ఉండేది కనుక గదిలో ఎక్కడ కావాలంటే అక్కడ సులువుగా దీనిని పెట్టుకోవచ్చు. ఈ బెడ్ పై మీరు ఎలా పడుకోవలనుకుంటే అలా మీకు అనుగుణంగా ఉంటుంది. మెడ, నడుము నొప్పులకు ఇక టాటా చెప్పేయొచ్చు.

సొంతింటి మసాజ్

దీని పేరు కంట్రోల్ బెడ్. ఇది మీ తల నుండి కాలి వరుకు మీకు ఎన్ని వందల రకాల మలుపులు తిప్పాలనుకుంటే అన్ని రకాల ఆకారాలలో పెట్టుకోవచ్చు. ఇదంతా ఒక చిన్న కంట్రోల్‌తో సాధ్యం. మీబెడ్‌కి ఒక సందేశం ఇచ్చిశరీరానికి మసాజ్ చేయిం చుకోవచ్చు. వైర్‌లెస్ చేతి రిమోట్ ద్వారా ఈ సందేశాలన్నీ ఇవ్వొచ్చు. ఈ ఎలక్ట్రికల్ సామాగ్రి అంతా బెడ్ అడుగు భాగంలో అమర్చబడి ఉంటుంది. దీనికి ఉండే వీల్స్ ద్వారా బెడ్‌ని ఎక్కడకావలంటే అక్కడికి జరుపుకుని వీల్స్‌ని లాక్ చేసుకునే విధంగా తయారుచేశారు. శరీరంలో ఏ భాగానికైనా సమస్య ఉన్నపుడు ఆ భాగానికి మసాజ్ చేయించుకునే విధంగా దీన్ని ఎడ్జస్ట్ చేసుకోవచ్చు. డాక్టర్లు కూ డా ఈ అడ్జస్టబుల్ బెడ్‌లనే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

# కిడ్నీలు ఫెయిలైతే?

మన శరీరంలో అతిముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు (మూత్రపిండాలు) జీవనక్రియల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. మనం తీసుకునే ఆహారపు అలవాట్లు, ఇతర్రతా కారణాల వల్ల కిడ్నీ సంబంధ సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రతి యేటా 17శాతం కిడ్నీ సంబంధ సమస్యలు పెరుగుతున్నట్లు అంచనా.

**యురినరీ ఇన్‌ఫెక్షన్......**

మూత్రం పోసే టప్పుడు మంటగా ఉండటం, మాటి మాటికి యూరిన్ రావడం, బొడ్డు కిందభాగంలో నొప్పి, జ్వరం రావడం యురినరీ ఇన్‌ఫెక్షన్ ముఖ్యలక్షణాలు. దీన్ని మందులతో పూర్తిగా నయం చేయవచ్చు. ముఖ్యంగా పిల్లలలో దీనికి చికిత్స ఇస్తున్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు పాటించడం అవసరం. చికిత్స ఇవ్వడం ఆలస్యం చేసినా, సరైన చికిత్స ఇవ్వకపోయినా కిడ్నీలు దెబ్బతినే అవకాశముంది.

**డయాలసిస్......**

శరీరంలో రెండు కిడ్నీలు పాడైపోయినప్పుడు శరీరంలో అనవసరమైన, విసర్జించబడిన పదార్థాలు, నీటి పరిణామము ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని బయటకు పంపించే ప్రక్రియను డయాలసిస్ అంటారు.

**మిషన్ ద్వారా రక్తాన్ని శుద్ధి చేయడం (హిమోడయాలసిస్).....**

ఈ పద్ధతిలో హీమోడయాలసిస్ అనే మిషన్ సాయంతో కృత్రిమ కిడ్నీ (డయలైజర్)లో రక్తాన్ని శుద్ధి చేస్తారు. మిషన్ సాయంతో రక్తాన్ని శుభ్రపర్చి తిరిగి శరీరంలోకి పంపుతుంటారు. రోగి ఆరోగ్యకరంగా ఉండటానికి వారానికి రెండు లేక మూడు సార్లు డయాలసిస్ చేయాల్సి ఉంటుంది.

హీమోడయాలసిస్ చేసుకునే సమయంలో మంచంపై ఉండగానే రోగి ఆహారం తీసుకోవడం, టీవి చూడటం వంటి పనులు చేసుకోవచ్చు. ప్రతి సారి డయాలసిస్ చేసుకునేందుకు 4గంటల సమయం పడుతుంది.

ప్రతీ సంవత్సరం మార్చి-10న వరల్డ్ కిడ్నీడేను జరుపుకుంటాం. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యసంస్థ పిల్లల్లో కిడ్నీ సంబంధ సమస్యలు - ప్రజల్లో అవగాహన'' అనే అంశాన్ని థీంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. వీరిలో చిన్నపిల్లలు కూడా ఉన్నారు. పిల్లల్లో పుట్టుకతో వచ్చే కిడ్నీ సంబంధ సమస్యలు, ఇతర కిడ్నీ సంబంధ సమస్యలను మొదట్లోనే గుర్తిస్తే చికిత్సను అందించడంతో వారు ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు అవకాశముంటుంది. పిల్లల్లో కిడ్నీ సంబంధ అనారోగ్యాలు వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. సాధారణ ఇబ్బందుల నుంచి మొదులుకొని ప్రాణహాని వరకు దారితీయవచ్చు.

చిక్కుడు గింజ ఆకారంలో ఉండే రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఇవి కడుపులో వెనుక భాగంలో వెన్నెముకకు ఇరువైపులా ఛాతికి కింది భాగంలో ఎముకల మధ్య సురక్షితంగా ఇమిడి ఉంటాయి. ప్రతీ వ్యక్తిలో కిడ్నీ సాధారణంగా 10సెంటీమీటర్ల పొడవు, 5సెంటీమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని బరువు 150 నుంచి 170 గ్రాముల వరకు ఉంటుంది. కిడ్నీలు శరీరంలోని రక్తన్ని శుద్ధిచేసి వ్యర్థాలను మూత్రవిసర్జన ద్వారా బయటకు పంపుతుంది. వీటితో పాటు శరీరంలో నీటిసమతుల్యత, బ్లడ్ ప్రెషర్, రక్తపు గడ్డలు, కాల్షియం నియంత్రణ చేస్తుంది. మనశరీరంలో ప్రతి రెండు నిమిషాలకు రెండు కిడ్నీలలో 1200 మి.లీ. రక్తం శుభ్రమవుతుంది. 24 గంటల్లో సుమారు 1700 వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది.

## భగీరథ మహర్షి జయంతి.. సీఎం జగన్ నివాళులు



తాడేపల్లి: భగీరథ మహర్షి జయంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి సీఎం జగన్ నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఏపీ సగర, ఉప్పర వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ జి.రమణమ్మ, గిద్దలూరు వైఎస్‌ఆర్‌సీపీ పరిశీలకుడు బంగారు శీనయ్య హాజరయ్యారు.

## దివాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి అమర్నాథ్




మర్రిపాలెం (విజయభాను న్యూస్): గుండెపోటుతో బుధవారం మరణించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు పక్కి దివాకర్ కుటుంబ సభ్యులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం పరామర్శించారు. మరిపాలెంలోని దివాకర్ నివాసానికి మంత్రి అమర్నాథ్ గురువారం సాయంత్రం వచ్చారు. ముందుగా దివాకర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చుతూ దివాకర్ ఆకస్మిక మరణం తనను ఎంతగానో వేదనకు గురి చేసిందని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. దివాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అమర్నాథ్ భరోసా ఇచ్చారు.

# అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

- ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి
- భోగాపురంలో సి.ఎం.పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్



భోగాపురం/విజయనగరం(విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న భోగాపురం పర్యటన సందర్భంగా అధికారులంతా తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించి ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. వేసవి కారణంగా ఎండలు తీవ్రంగా వున్నందున కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా కొరత రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద సభా ప్రాంగణానికి సమీపంలో ఎక్కువ సంఖ్యలో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సభా ప్రాంగణంలోకి ప్రవేశించే ముందే ప్రతి ఒక్కరికీ తాగునీరు, మజ్జిగ అందించాలని సూచించారు. జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ గురువారం భోగాపురం మండలంలో సి.ఎం.



కార్యక్రమం జరిగే ఏ.రావివలస ప్రాంతంలో పర్యటించి సభావేదిక, జి.ఎం.ఆర్.ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, హెలిపాడ్ ల వద్ద, శంకుస్థాపన శిలాఫలకాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగసభకు పెద్ద ఎత్తున వాహనాల్లో వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజానీకం తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. జాతీయ రహదారికి ఇరువైపులా రెండు చోట్ల పార్కింగ్ ప్రదేశాలను జాయింట్ కలెక్టర్ మయూర్



అశోక్ తో కలసి పరిశీలించారు. ఆయా ప్రదేశాలకు బస్సులు, ఇతర వాహనాలు చేరేలా అప్రోచ్ రోడ్లను రోడ్లు భవనాల శాఖ ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ప్రముఖుల వాహనాల పార్కింగ్‌కోసం కూడా ఒక ప్రదేశాన్ని గుర్తించాలని సూచించారు. బహిరంగసభ వేదికకు సమీపంలో 104 వాహనాలు, 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా వుంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వేదికలో ప్రతి గ్యాలరీకి ఇద్దరు లేదా ముగ్గురు అదికారులను ఇన్ చార్జిలుగా నియమించి ఆయా గ్యాలరీల్లో వుండే వారి అవసరాలను చూడాలన్నారు.

ఈ పర్యటనలో ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, చీపురుపల్లి ఆర్.డి.ఓ. అప్పారావు, ఎస్.డి.సి.లు సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, పద్మలత, బి.సుదర్శన దొర, జిల్లా అధికారులు డి.ఆర్.డి.ఏ. పి.డి. కళ్యాణ చక్రవర్తి, మెప్మా పి.డి సుధాకర్, గ్రామీణ నీటిసరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్, విజయనగరం మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఇ. విజయశ్రీ, ఇ.ఇ. రమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. రవికుమార్, తహశీల్దార్ శ్రీనివాసరావు, జి.ఎం.ఆర్.సంస్థ ప్రతినిధులు రామ్మోహన్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించండి

- భావితరాలకు మంచి పర్యావరణాన్నిఅందిద్దాం – జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ






విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రపంచాన్నే పీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రతినిధులు, ప్లాస్టిక్ హోల్ సేల్, రిటైల్ డీలర్స్, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్, సూపర్ మార్కెట్లు తదితర వ్యాపారస్తులతో నిషేధిత ప్లాస్టిక్ నియంత్రణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భావితరాలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అందరి సహకారంతో ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మానవాళితో పెనువేసుకుపోయిన నిషేధిత ప్లాస్టిక్ ను విడనాడి ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని సూచించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ డీలర్స్ లాభార్జన కోణంలో వ్యాపారాలు చేయకుండా ప్రజా ఆరోగ్యరీత్యా వ్యాపారాలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రత్యామ్నాయ వస్తువులు అందుబాటులో ఉన్నాయని, అందుకు నిషేధిత ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిర్మూలించాలన్నారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలు మనందరికీ తెలుసని వాటి వల్ల మానవాళితోపాటు జలజీవరాసులకు ప్రమాధం వాటిల్లుతుందన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణపై ప్రతి ప్రాంతంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి వాటిని నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఇప్పటికే జివిఎంసి ప్లాస్టిక్ నిషేధంపై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మీ అందరి సహకారంతో విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా తీర్చిదిద్దడం మన అందరి బాధ్యతగా భావించాలన్నారు. సుందర విశాఖ నగరానికి నిత్యం పర్యాటకులు, సందర్శకులు అధికంగా వస్తారని వారికి మంచి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనదేనన్నారు. పలు ప్రజా సంఘాలు ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ భూతం పై విద్యార్థులలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల ద్వారా వారిలోని సృజనాత్మకను వెలికి తీసుకురావాలన్నారు. అలాగే నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్ సభ్యుల సూచనలు, సలహాలను జివిఎంసి తూ. చ. తప్పకుండా అమలుచేస్తుందని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, యుఎన్డిపి కో-ఆర్డినేటర్ ఎన్ ఎస్ రాజమణి, శానిటరీ సూపర్వైజర్లు, హోటల్, రెస్టారెంట్, కిరాణా వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విలీన పంచాయతీల్లో తాగునీటికి డిపిఆర్

శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరపాలక సంస్థలో విలీనమైన ఏడు పంచాయతీల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.123 కోట్లతో రూపొందించిన డిపిఆర్‌ను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పరిశీలించారు. పెద్దపాడు లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, డిపిఆర్ రూపొందించిన సిస్ట్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రస్తుత నగర జనాభా సుమారు రెండు లక్షలు ఉందని, రానున్న 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుంటే మూడు లక్షలు దాటే అవకాశం ఉందన్నారు. అందుకనుగుణంగా శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సౌకర్యం అందించేందుకు రూ.123 కోట్లతో డిపిఆర్ రూపొందించినట్లు తెలిపారు.

నగరానికి రోజుకు 20 ఎంఎల్‌డిల తాగునీరు ప్రస్తుతం అవసరమవుతోందని, పంచాయతీల విలీనం తర్వాత 16 ఎంఎల్‌డిల నీటిని అందించే విధంగా డిపిఆర్‌లో పొందుపరిచినట్లు చెప్పారు. ఆదివారంపేట ఎగువ ప్రాంతంలో పది ఎంఎల్‌డిలు, బలగలో ఐదు ఎంఎల్‌డిలకు సంబంధించి చేపడుతున్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపాడు పంచాయతీ పరిధిలో 1200 కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# హై-వే వెంచర్స్ వారి నూతన వెంచర్ సీ వాక్ బ్రోచేర్ ఆవిష్కరణ




సీతమ్మధార (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ హై-వే వెంచర్స్ వారి ప్రతిష్టాత్మక నూతన వెంచర్ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు అతి చేరువలో విఎంఆర్డిఏ, ఏపీ రేరా అనుమతులు కలిగిన " సీ వాక్ " (SEA WALKK) నూతన వెంచర్ బ్రోచర్ ను విశాఖపట్నం సీతమ్మధారలో గల హై - వే వెంచర్స్ కార్పొరేట్ కార్యాలయంలో ఆవిష్కరిస్తున్న హైవే వెంచర్స్ అధినేత డాక్టర్ హేమారావు చింతాడ, సీఈవో హరికుమార్,సత్యనారాయణ, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రమణారావు, మరియు సంస్థ డైరెక్టర్లు, మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్.వీ.కె కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ

**జుట్టు కావ్య కు ఎంపీసీ లో 470/462, కార్తకేయ 458, లలితకు452 మార్కులు**



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎస్.వీ.కె కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంధర్బంగా గురువారం ఎమ్మెల్సీ, ఎస్.వీ.కె కళాశాల చైర్మన్ వంశీకృష్ణ యాదవ్ విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్.వీ.కె కళాశాల లో నాణ్యతగల భోధన, అత్యున్నత ఫలితం అందించిన కళాశాల ప్రిన్సిపాల్ ను స్టాఫ్ ను కొనియాడారు. ఇంటర్ ఫలితాల్లో 90 శాతం పైగా ఎస్.వీ.కె విద్యార్థి విద్యార్థులు ఉత్తమ ఫలితాల్లో సాధించడంతోపాటు ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారనీ అన్నారు. ప్రసాద్ 447, మౌనిక 446, సాయి లక్ష్మి 442, స్వాతి 440, చరణ్ 439, దినేష్ 429, హైమ 419, భారతి 419 మార్కులు సాధించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె సత్యనారాయణ, ప్రసాద్,కామేశ్వరరావు, మధు ,పద్మ, చైతన్య, నవీన్, శేషగిరి, తరుణ్, ఇంద్ర, ప్రియ, లక్ష్మి పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com